



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

గురువారం, 12 జూన్ 2025

పేజీలు 12




## ఏరువాక పౌర్ణమి దినం
# వ్యవసాయ పనులు ప్రారంభం

- ఈ ఏడాది మంచి వర్షాలు రావాలి పంటలు బాగా పండాలి
- ప్రతి రైతుకి ప్రభుత్వంఅండగా ఉంటాం
- రైతు సేవా కేంద్రాల నుంచి రైతులకు అవసరమైనవి అందజేస్తాం..
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**కూడేరు మేజర్ న్యూస్:** మండలంలోని కొర్రకోడు గ్రామంలో “ఏరువాక పౌర్ణమి” సందర్భంగా వ్యవసాయ పొలంలో ఎద్దులతో, నాగలితో దుక్కి దున్ని విత్తనం వేసిన జిల్లా కలెక్టర్ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతులు పంటలను సాగు చేసే కార్యక్రమం మొదలుపెట్టడం జరిగిందని, ఈ ఏడాది మంచి వర్షాలు రావాలని, పంటలు బాగా పండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆకాంక్షించారు. బుధవారం ఉరవకొండ నియోజకవర్గంలోని కూడేరు మండలం కొర్రకోడు గ్రామం పరిధిలో “ఏరువాక పౌర్ణమి” సందర్భంగా వ్యవసాయ పొలంలో విత్తనం వేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి జేష్ఠ పౌర్ణమిని ఏరువాక పౌర్ణమిగా వ్యవహరిస్తున్నారని, ఈ దినమునవ్యవసాయ పనులు ప్రారంభించడానికి ముందు రైతులందరూ తమ పొలాల్లో భూమి పూజ చేస్తారన్నారు. సంస్కృతిలో

మిగతా 2లో

# అంతా మా ఇష్టం.!

- బాధ్యతను మరిచిన అంగన్వాడీలు - శాంతినగర్ -3 సెంటర్లో 12 గంటలకే తాళాలు
- చిన్నారులపై భౌతిక దాడుల పట్ల బెంబేలెత్తుతున్న తల్లిదండ్రులు

**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** తాను యూనియన్ నాయకురాలిని... ఎవరికి భయపడేది లేదు... అధికారినిలు అంతా నా చేతుల్లో కీలుబొమ్మలే.... అంతా నా ఇష్టం అనుకున్నట్లు ఉంది ధర్మవరం పట్టణం శాంతినగర్ -3 కి చెందిన అంగన్వాడి సెంటర్ ఆయా, వర్కర్. బుధవారం మేజర్ న్యూస్ విజిట్ చేయగా ఏకంగా సెంటర్ కే తాళాలు వేసేసారు. పిల్లలకు రోజు అందాల్సిన ఆహారం అందక ఆకలితో అలమటించే పరిస్థితి తలెత్తడం వెనుక అంగన్వాడి సెంటర్ నే బంద్ చేసి తాళాలు వేయడమే.

**12 గంటలకే తాళాలు వేసి పలాయనం....**

పట్టణంలోని శాంతినగర్-3 సెంటర్లో అంగన్వాడి టీచర్ తో పాట ఆయా పనిచేస్తున్నారు. ఇక్కడ సెంటర్ ను నిర్లక్ష్యంగా నడుపుతున్నారన్న విమర్శలు ఆ ప్రాంతవాసులు వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడు సెంటర్ కు వచ్చి పిల్లల బాగోగులు చూస్తారో ఎప్పుడు బంద్ చేస్తారో వారికి తెలియని పరిస్థితి ఉంది. బుధవారం ఏకంగా 12 గంటలకి సెంటర్ కు తాళాలు వేసి పిల్లలకు పౌష్టికాహారం అందకుండా వారి కడుపులు మార్చేశారు. ప్రతి అంగన్వాడి సెంటర్ ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు నిర్వహిం చాల్సి ఉంటుంది. పిల్లలు కూడా వారి పెట్టే భయాందోళనలకు , భౌతిక దాడులకు జెడిసి సెంటర్కు రావాలంటేనే భయపడే పరిస్థితి నెలకొందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో పట్టుమని పదిమంది పిల్లలు కూడా లేరనే విమర్శలు ఆ ప్రాంతవాసుల నుంచి వ్యక్తం అవుతున్నాయి.

**పౌష్టికాహారం బహిరంగంగా నల్ల బజారుకు తరలింపు?..**

పిల్లలు తక్కువ శాతం ఉన్న ఎక్కువ మందిని చూపించి భారీ ఎత్తున పౌష్టికాహారం కూడా తరలిస్తున్నట్లు విశ్వసనీయ



సమాచారం. సెంటర్కు వచ్చే బియ్యం, నూనె, పాలు, గుడ్లు తో పటు వివిధ పౌష్టికాహారాలు ఆ ప్రాంత వాసుల సమక్షంలోనే ఫిఫ్టీ ఫిఫ్టీ రూపంలో ఆ సెంటర్లో పనిచేస్తున్న ఆ ఇద్దరు మేడమ్ లు పంచుకుంటున్నారన్న విమర్శలు ఆ ప్రాంతవాసులు బహిరంగంగా పేర్కొనడం విశేషం.

**వారి నిర్లక్ష్యమే పిల్లల హాజరు శాతం తగ్గిందా..**

శాంతినగర్-3 సెంటర్లో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్, ఆయా నిర్లక్ష్యం వారి పనితీరు వల్లే పిల్లల

మిగతా 2లో

## రైతు సంక్షేమమే
# ఎన్డీఏ కూటమి ప్రధాన లక్ష్యం..

- వ్యవసాయ సాగుకు సబ్సిడీపై విత్తన కాయలు పంపిణీ - మంత్రి సత్యకుమార్ యాదవ్



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్: రైతు సంక్షేమమే ఎన్ డి ఏ కూటమి ప్రధాన లక్షణం అని ప్రతి రైతు సాగుకు సన్నద్ధమై సబ్సిడీపై వేరుసెనగ విత్తన కాయలను పొందాలని రాస్తా ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించిన ఏరువాక పౌర్ణమి పండుగలో భాగంగా ధర్మవరం మండలం తుమ్మల గ్రామంలో పాల్గొన్నారు. అనంతరం గొట్లూరు గ్రామంలో నిర్వహించిన వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. తుమ్మల గ్రామంలో నిర్వహించిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో, మంత్రి స్థానిక రైతులతో కలిసి పుడమితల్లికి పూజలు నిర్వహించారు.

మిగతా 2లో

# గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రంలో అభివృద్ధి పనులు కూటమి ప్రభుత్వం పరుగులు పెట్టిస్తుంది
- పరిగి మండలంలో 3.10 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ప్రారంభం

**పరిగి మేజర్ న్యూస్:**ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో విధ్వంస పాలన కొనసాగిందని కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి లో పరుగులు పెడుతోదని మంత్రి సవితమ్మ తెలిపారు. పరిగి మండలంలో పరిగి హైవే నుండి యు బసవనపల్లి గ్రామం వరకు 2 కోట్ల 10 లక్షల రూపాయల నిధులతో పూర్తి చేసిన సిసి రోడ్డును ప్రారంభించారు. అనంతరం మడకశిర హైవే నుండి తిరుమల దేవరపల్లి గ్రామం వరకు 1 కోటి రూపాయల నిధులతో నిర్మించే తారు రోడ్డుకు భూమిపూజ చేసిన మంత్రి సవిత . ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ ఎన్నికల హామీల్లో ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నామన్నారు. సూపర్ సిక్స్ లో మరో ఎన్నికల హామీని నెరవేర్చుతున్నామని .ఇంట్లో ఎందరు పిల్లలున్నా ఒక్కొక్కరికి 15,000 వేళ రూపాయులు తల్లికి వందనం పేరిట తల్లుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా రూ.8745 కోట్ల నగదు జమ చేస్తామన్నారు. త్వరలో అన్నదాత సుఖీభవ పథకం అమలు ,ఆగస్ట్ 15 వ తేదీ నుండి మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం అమలు చేస్తామన్నారు.

జగన్ మాదిరిగా హామీలిచ్చి పారిపోయే నైజం సీఎం చంద్రబాబుది కాదని మాట మీద నిలబడే వ్యక్తిత్వం సీఎం చంద్రబాబుదిని అన్ని హామీలనూ నెరవేర్చ్తీరుతామన్నారు. పెనుకొండ నియోజకవర్గం లో వైసీపీ పార్టీలో తమ ఉనికిని చాటుకోవడానికి కోసం ఇతర నియోజకవర్గాల నుంచి వలస పక్షులు వస్తుంటారని, వారి ఉనికి కాపాడు కోసం అధికార పార్టీపై విమర్శలు చేస్తుంటారని, వలస పక్షుల సొంత నియోజకవర్గంలో వెళ్లి చూస్తే వాళ్ల చరిత్ర

మిగతా 2లో



# వసతిగృహంలో బాలికలందరికీ అవకాశం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలో ఈ ఏడాది నూతనంగా ప్రారంభించనున్న బాలికల హాస్టల్ నందు ప్రభుత్వ పాఠశాలలో చదివే 6,7,8 తరగతి విద్యార్థినీలకు వసతి సౌకర్యం కల్పించాలని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి వినతిపత్రం అందించినట్లు డీవీఎంసీ మెంబర్ లోలూరు కుళ్ళాయప్ప తెలియ జేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 6,7,8 తరగతి విద్యార్థులతో అప్లికేషన్స్ తీసుకుని ప్రారంభం చేసేటప్పుడు వారికి సీట్లు లేవని 9,10వ తరగతి విద్యార్థులకు , ఇంటర్ ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ విద్యార్థులకు మాత్రమే సీట్లు కేటాయించడం బాధకరమని తెలియజేశారు.6,7,8 తరగతి చదివే బాలికలకు నూతన వసతిగృహంలో వారికి కూడా వసతి సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే శ్రావణిశ్రీకి విన్నవించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ తిరుపాలు,పాండు, రామాంజనేయులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల తొట్టె ప్రారంభం



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : పల్లె పండుగ లో భాగంగా మండలంలోని కల్యం గ్రామంలో నూతనంగా నిర్మించిన పశువుల నీటి తొట్టెను బుధవారం అట్టహాసంగా ఎంపీడీవో దాసా నాయక్ , తెదేపా సీనియర్ నాయకుడు తిప్పేస్వామి ఆధ్వర్యంలో పశువుల తొట్టెను ప్రారంభించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ రైతులు కు ఉపయోగకరమైన తొట్టెను నిర్మించడం సంతోషదాయకమన్నారు. అనంతరం గ్రామంలో మురికి కాలువలను డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. పశువుల తొట్టెను మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద రూ. 33800 నిర్మించినట్లు ఈసీ రామకృష్ణ తెలిపారు. అనంతరం గ్రామంలో ఉండే మురికి కాలువలను పరిశీలించారు.. కాలువల్ను శుభ్రం లేకపోవడంతో సిబ్బందిపై ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరమేష్, డీలర్ బంకు పరమేష్, పంచాయతీ కార్యదర్శి రాజు, సాంకేతిక సహాయకులు దేవమ్మ, క్షేత్రస్థాయి సహాయకుడు నాగరాజు, సచివాలయ సిబ్బంది నాగరాజు, మాన్తేష్ నాయక్, వీఆర్ఏ చిదానంద తదితరులు పాల్గొన్నారు.

## ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్న భాజపా నాయకులు



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల పరిధిలోని కొర్రకోడుగ్రామం నందు బుధవారం జరిగిన ఏరువాక పౌర్ణమి పండగ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆదేశాల మేరకు ఏరువాక పౌర్ణమి పండుగ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ జెడి పాల్గొనడం జరుగుతున్నదని, కూడేరు మండలము నందు బిజెపి ముఖ్య నాయకులు ఏరువాక పౌర్ణమి పండుగ కార్యక్రమంలో పాల్గొనాలని తెలియజేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు నాగరాజ్. జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి నారాయణపురం రామాంజనేయులు, కొర్రకోడు రామాంజనేయులు, బి గోపాల్. ఎం శ్రీనివాసులు.చిన్న నాగేంద్ర. నారాయణపురం గోపాల్ప్, జెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నట్లు వారు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ కే.కే.సి రాష్ట్ర కార్యదర్శిగా యం.యం.డి.ఇమామ్

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం అర్బన్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి యం.యం.డి.ఇమామ్ ను ఏపీ రాష్ట్ర అసంఘటిత కార్మికులు ఉద్యోగుల కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఏపీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలా రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పీసీసీ కార్యాలయం నుండి వెలువడిన నియామక ఉత్తర్వుల పత్రాన్ని అనంతపురం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా యం.యం.డి.ఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా, జిల్లా పొలిటికల్ స్టాండింగ్ కమిటీ మెంబర్ గా సార్వత్రిక ఎన్నికల్లో తను చేసిన సేవలను గుర్తించి రాష్ట్రస్థాయిలో కే.కే.సి స్టేట్ సెక్రెటరీ గా పదవి బాధ్యతలు ఇచ్చిన ఏపిసిసి రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిళా రెడ్డి కి, అసంఘటిత కార్మికులు ఉద్యోగుల కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కైపు వెంకట కృష్ణారెడ్డికి నేరుగా కలసి శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. వై.ఎస్ షర్మిల నాయకత్వంలో రాష్ట్రంలో, జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ పదవి రావడానికి సహకరించిన అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు వై.మధుసూదన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# అంతా మా ఇష్టం.!

మొదటి పేజీ తరువాయి

హాజరు శాతం తగ్గుతోందన్న విమర్శలు ఆ ప్రాంతవాసుల నుంచి వ్యక్తమవుతున్నాయి. ఐసిడిఎస్ నిబంధనలు మేరకు సమయపాలనకు సెంటర్ తెరుచుకొని పిల్లల అలనా పాలనను సరిగ్గా చూసుకుంటే పిల్లల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంటుందని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. సాక్షాత్తు మంత్రిగా ప్రాతినిధ్యం వహించే సత్య కుమార్ యాదవ్ ఇలాకాలో అంగన్వాడి సెంటర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం పలువురిని ఆందోళనకు గురిచేస్తోంది. మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టి బాధ్యతారహితంగా వ్యవహరిస్తున్న పలు సెంటర్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ఏరువాక పౌర్ణమి దినం వ్యవసాయ పనులు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

భాగంగా పూజ చేసి మంచి వర్షాలు రావాలని. మంచి పంటలు పండాలని వ్యవసాయానికి వాడే పరికరాలను, పశువులను శుభ్రం చేసి పూజించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఈ ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తుందని, ప్రతి జిల్లాలోనూ ఖరీఫ్ సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే వేరుశనగ, ఇతర విత్తనాల పంపిణీ మొదలైందని, జిల్లాకు కేటాయించిన విత్తన వేరుశనగ కాయలు రైతులకు పంపిణీ లక్ష్యాన్ని పూర్తి చేశామని, 2025-26వ సంవత్సరానికి సంబంధించి లక్ష్యాన్ని తయారుచేసుకున్నామన్నారు. క్షేత్రస్థాయిలో నెలకొన్న పలు రకాల రైతుల సమస్యలు పరిష్కారం చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది 40 శాతం వర్షం అధికంగా వచ్చే అవకాశం ఉందని, ఈ సంవత్సరం సకాలంలో వర్షం రావాలనికోరుకుంటున్నామన్నారు. గత ఏడాది కూడా 40 శాతం అధికంగా వర్షం కురవడం జరిగిందని, సకాలంలో కురువకపోయినా వర్షం వల్ల భూగర్భజలం పెరిగిందన్నారు. ప్రతి రైతుకి ప్రభుత్వం నుంచి అండగా ఉంటామని, రైతు సేవా కేంద్రాల నుంచి రైతులకు అవసరమైనవిఅందజేస్తామన్నారు. ఈ సందర్భంగా చిరుధాన్యాల సాగుకు ప్రోత్సాహంగానూ రైతులకు మినీ కిట్స్ అందిస్తున్నామని, పలువురు రైతులకు రాగి, కంది మినీ కిట్స్ ను జిల్లా కలెక్టర్ అందజేశారు. అనంతరం రైతులకు వేరుశనగ విత్తనాలను, సాయిల్ హెల్త్ కార్డులను జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పేనాయక్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, డిసిఓ అరుణకుమారి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మానాయక్, కార్డు ఎన్జీవో నిర్మలారెడ్డి, ఏవో విజయ్ కుమార్, ఎంపీడీవో కుళ్లాయి స్వామి, మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఉద్యాన శాఖ అధికారులు రత్నకుమారు, నెట్టికంటయ్య, హౌసింగ్ ఏఈ అశోక్, ఏపీవో పోలేరయ్య, ఏవోలు బాల నాయక్, సోమశేఖర్, రాకేష్, ఎంపీఈఓ రెడ్డి ప్రసాద్, జయప్రకాష్ వి ఏ ఏ, ఆయా శాఖల అధికారులు, ఎంపిఈఓ, గ్రామరైతులు, కార్యక్రమంలో పాల్గొన్నారు..

# రైతు సంక్షేమమే ఎన్డీఏ కూటమి ప్రధాన లక్ష్యం..

మొదటి పేజీ తరువాయి

ఆచారం ప్రకారం దుక్కి దున్ని ఖరీఫ్ 2025 సాగుకు శుభారంభం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాతావరణ శాఖ అంచనా ప్రకారం ఈ సంవత్సరం సాధారణ వర్షపాతం కంటే 100% అధిక వర్షాలు కురిసే అవకాశం ఉండటం శుభపరిణామమని పేర్కొన్నారు. తరువాత మంత్రి గొట్లూరు గ్రామానికి చేరుకుని, వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముందు స్థానిక అంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ఈ సందర్భంగా రైతులకు కే-6 మరియు కే ఎల్-1812 రకాలలో మొత్తం 3,500 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఒక్కో క్వింటా ?9,300 విలువైన విత్తనాలను ప్రభుత్వం ?3,720 సబ్సిడీతో అందిస్తోంది. రైతు సేవా కేంద్రాల వద్ద కృషి యాప్ ద్వారా బయోమెట్రిక్ ఆధారితంగా పంపిణీ జరుగుతోంది. అలాగే ఖరీఫ్ 2025లో రైతులకు ఉలవలు 300 క్వింటాళ్లు, మినుములు 100 క్వింటాళ్లు, అలసందలు: 100 క్వింటాళ్లు, కొర్ర 11 క్వింటాళ్లు, కందులు 34,925 మినీకిట్లు, రాగులు 3,700 మినీకిట్లు, మరిన్ని పంటల విత్తనాలు కూడా అందిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మహేష్, ఎంపీడీవో సాయి మనోహర్, వ్యవసాయ జాయింట్ డైరెక్టర్ సుబ్బారావు, మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ అనుష, మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణ, సీడ్స్ డైరెక్టర్ కమతం కాటమయ్య, మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

బయటపడుతుందని మంత్రి తెలిపారు.గత ఐదు సంవత్సరాల్లో చేయలేని అభివృద్ధి నియోజకవర్గంలో 12 నెలల్లో చేసి చూపమన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఒక్కొక్క హామీలను నెరవేరుస్తున్నామన్నారు. త్వరలో హౌసింగ్ నిర్మాణం కూడా నిర్మిస్తామని, త్వరలో రేషన్ కార్డులతో పాటు, కొత్త పింఛన్లు కూడా ఇస్తున్నామన్నారు రేపటి రోజున రాష్ట్రవ్యాప్తంగా 72,000 స్మైన్ పెన్షన్లు కూడా అందచేస్తున్నమన్నారు. గత ప్రభుత్వంలో వైసిపి నాయకులు దాచుకోవడం దోచుకోవడమే సరిపోయిందని తెలిపారు. భారతదేశంలో ఏ రాష్ట్రం ఇవ్వని పెన్షన్ 4000 రూపాయలు ఆంధ్రప్రదేశ్లో ఇస్తున్నామన్నారు. 31 తేదీ ఆదివారం వస్తే ఒకరోజు ముందుగానే పింఛన్లు కూడా ఇస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఒక పక్క సంక్షేమంతో పాటు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని. రాష్ట్రవ్యాప్తంగా అన్నా క్యాంటీన్లు ప్రారంభించామని , మెగా డీఎస్సీ కూడా త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ సమస్యలను పరిష్కరిస్తాం...

### - చైర్మన్ టీసీ వరుణ్ను ఘనంగా సన్మానించిన ఎల్టిపిలు



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అహుడ అనుబంధంగా పనిచేస్తున్న లైసెన్స్ టెక్నికల్ పర్సన్స్ సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని అనంతపురం హిందూపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ టి సి వరుణ్ అన్నారు. బుధవారం స్థానిక అహుడ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల పరిధిలోని ఎల్టిపి లు చైర్మన్ వరుణ్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో చైర్మన్ దృష్టికి ఎల్ టి పి లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తీసుకొచ్చారు. వారి సమస్యలన్నిటిని విన్న చైర్మన్ సాధ్య సాధ్యాలపై చర్చించి వాటి పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్మన్ వరుణ్ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అనధికార లేఔట్ల విషయంలో ఎల్టిపీలు తమ సంపూర్ణ సహకారం అందించి అహుడ ఆదాయాన్ని గణనీయంగా పెంపొందించాలన్నారు. కార్యక్రమంలో ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్ హరీష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ తహసిల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన కె గురుబ్రహ్మ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గా కె గురుబ్రహ్మ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో కుందుర్పి తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తూ బదిలీపై వచ్చినట్లు తెలిపారు. బెలుగుప్ప మండలంలో ఇదివరకురీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న సురేఖ పామిడి తహసిల్దార్ కార్యాలయముకు బదిలీ పై వెళ్లినట్లు తెలిపారు. పదవి బాధ్యతలు చేపట్టిన రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ కు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన నరేష్ బాబు




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పి నరేష్ బాబు బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో కూడేరు తహసిల్దార్ కార్యాలయంలో పనిచేస్తూ బదిలీపై వచ్చినట్లు తెలిపారు. బెలుగుప్ప మండలంలో ఇదివరకు రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న రమాదేవి పీఏబీఆర్ హెచ్ ఎన్ ఎస్ ఎస్ కార్యాలయముకు బదిలీ పై వెళ్లినట్లు తెలిపారు. పదవి బాధ్యతలు చేపట్టిన రెవెన్యూ ఇన్స్పెక్టర్ కు కార్యాలయం సిబ్బంది స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన అంగన్వాడి కార్యకర్త కుటుంబానికి రూ.15000 అందజేత



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండల పరిధిలోని నరసాపురం 2 అంగన్ వాడి కార్యకర్త జి. కమలమ్మ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతి చెందిన అంగన్వాడి కార్యకర్త కుటుంబానికి సిడిపిఓ డాక్టర్ బిఆర్ శ్రీదేవి, దహన సంస్కారాలకు నిమిత్తం 15 వేల రూపాయలు మట్టి ఖర్చులకు ఇవ్వడం జరిగింది. ఈ నగదును వారి కుటుంబానికి సూపర్వైజర్ సురేఖ బుధవారం అందజేయడం జరిగింది.

## స్మశాన వాటికలో మొక్కలు నాటిన ఉపాధి హామీ సిబ్బంది, టిడిపి నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక స్మశా న వాటిక నందు ఉపాధి హామీ సిబ్బంది, జిల్లా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున బుధవారం మొక్కలు నాటారు. ఉపాధి హామీ పథకంలో బ్లాక్ ప్లాంటేషన్ కార్యక్రమం కింద స్మశాన వాటిక ఐదు ఎకరాలలో దాదాపు 800 మొక్కలను నాటడం జరుగుతుందని, అందులో భాగంగా బుధవారం మొక్కలు నాటే కార్యక్రమం మొదలు పెట్టారని,ప్రతి సంవత్సరం మొక్కల మెయింటెనెన్స్ కు, నీరు పోయడానికి, మొక్కల రక్షణకు కాపుల దారులకు ప్రతి సంవత్సరం మూడు లక్షల నిధులు మంజూరు చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమం మూడు సంవత్సరాలు ఉంటుందని ఉపాధి హామీ సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, అనిల్ కుమార్, నంద, టెక్నికల్ అసిస్టెంట్లు అవినాష్, నాగేంద్ర, విజయకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ లో ఎర్రిస్వామి, వన్నూరు స్వామి, శివ, అంగిడి శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

## పీఏబీఆర్ డ్యాంలో ఈతకు వెళ్లి యువకుడు మృతి



**కూడేరు మేజర్ న్యూస్:-** కొర్రకోడు పీఏబీఆర్ డ్యామ్ లో మునిగి బుధవారం అనంతపురం నివాసిగా భరత్ అనే యువకుడు మృతి చెందా డు,నలుగురు స్నేహితులతో కలిసి సరదాగా కొర్రకోడు డ్యాంలో కి దిగారు ఈత రాక నీళ్లలో దిగి ఊపిరి ఆడక చనిపోయినట్లు కూడేరు పోలీస్ స్టేషన్ సిఐ రాజు విలేకరులకు తెలి పారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అయిన తెలియజేశారు, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## జీడిపల్లి రిజర్వాయర్‌ను సందర్శించిన ట్రైనీ కలెక్టర్లు





**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఏపీ దర్శన్ ప్రోగ్రామ్ కింద 7మంది ట్రైనీ కలెక్టర్ లు జీడిపల్లి రిజర్వాయర్ ను క్షేత్రస్థాయిలో బుధవారం పర్యటించారు. ట్రైనీ కలెక్టర్లు జీడిపల్లి రిజర్వాయర్ లో నీటి ఇన్ ఫ్లో అవుట్ ఫ్లో గురించి, పంప్ హౌస్ గురించి హెచ్ ఎన్ ఎస్ ఎస్ అధికారులకు అడిగి తెలుసుకొని పంప్ హౌస్ ని సందర్శించారు. అనంతరం కోనంపల్లి గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా రైతులకు ఇచ్చిన డ్రిప్పు మరియు స్ప్రింక్లర్లు, వాటి యొక్క సబ్సిడీ, పనితీరు గురించి ఉద్యాన శాఖ అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఫిరోజ్ ఖాన్ ట్రైనీ కలెక్టర్లకు వివరించడం జరిగింది. ఆత్మకూరు మండలం పి. కొత్తపల్లి గ్రామంలో డ్రిప్పుతో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద మామిడి తోటల సాగు చేస్తున్న ఉద్యానా పంటలు మరియు ప్రోత్సాహం గురించి ట్రైనీ కలెక్టర్లకు డ్వామా పీడీ సలీం భాష వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ల సచిన్ రహార్, శ్రీ నరేంద్ర పాడల్, పృథ్వి రాజ్ కుమార్, పరిహిన్ జహీద్, మానీషా, నాగ వెంకట్ సాహిత్, సందీప్ రఘువంశి, ఆర్డీవో వసంత బాబు, హెచ్ ఎన్ ఎస్ ఎస్, ఎస్ ఈ రాజస్వరూప్, ఈఈ జి. శ్రీనివాసులు, తహసిల్దార్ అనిల్ కుమార్, హార్టికల్చర్ అధికారి కృష్ణ తేజ, మైక్రో ఇరిగేషన్ అధికారి మల్లేష్, రెవెన్యూ సిబ్బంది అగ్రికల్చర్ అసిస్టెంట్లు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే కాలవ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఏలూరి మరియప్ప గుండె శస్త్ర చికిత్స చేయించుకుని కనేకల్ తమ నివాసానికి విచ్చేశారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాయదుర్గం నియోజవర్గం ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు బుధవారం వేలూరు మరియప్ప స్వగృహానికి విచ్చేసి పలకరించి ఆరోగ్య సమాచారాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. డాక్టర్ సలహాలు మేరకు జాగ్రత్త పాటించాలని త్వరలోనే కోల్కొని యధావిధిగా పార్టీకి సేవలు అందించాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్య క్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ ఆనందరా జులు, చాంద్ భాషా, మాజీ ఎంపీపీ కవిట్లు మాబు మిల్, చంద్రశేఖర్ గుప్తా తదితరులు పాల్గొ న్నారు.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఇంటికి విచ్చేసిన ఎమ్మెల్యే



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** నూతనంగా రాయదుర్గం మార్కెట్ యాడ్ డైరెక్టర్ గా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ చాంద్ భాషా ఇంటికి బుధవారం రాయ దుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు విచ్చేశారు. ఆయనతో పాటు మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి విచ్చేయడంతో డైరెక్టర్ చాంద్ బాషా సాదరంగా ఆహ్వానించి శాలువ కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ అనంత రాజులు, మాజీ చెరువు సంఘం సభ్యులు చంద్రశేఖర్ గుప్తా, ముతావల్లి టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల సమస్యలను పరిష్కరించాలి



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని వర్కింగ్ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం పాత్రికే యుల సంక్షేమ సంఘం మరియు ఏపీడ బ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడిగా ఆర్డీవో కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ భూషణ్ కు వినతి పత్రం అందజేశారు. డిమాండ్స్ డే ను పాటిస్తూ పాత్రికేయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పాత్రికేయుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు (సాక్షి ) పూజారి శ్రీనివాసులు, కార్యదర్శి (ప్రజాశక్తి) బాపురం వెంకటేశ్వర్లు, కోశాధికారి (ఐ న్యూస్) షేక్ దాదా పీరాన్, తిమ్మప్ప, సాక్షి టీవీ రమేష్ రెడ్డి, టీవీ-9 జానకి రాముడు, ఏబీఎన్, శివారెడ్డి, టీవీ-5, అలీ భాష, 99 టీవీ - రామాంజనేయులు, వార్త రమేష్, ఆంధ్రజ్యోతి రామచంద్ర, ఆంధ్రప్రభ, అక్షర టైమ్స్ షేక్ మొహమ్మద్ రఫీ, బాబురావు, ఆంధ్రప్రభ, ఆనందరాజు, ప్రజా తేజం, విలేకరులు పాల్గొన్నారు.

### అమరాపురం

## తహశీల్దార్ బదిలీ

**అమరాపురం మేజర్ న్యూస్ :** మండలంలో ఇంచార్జ్ తాసిల్దార్గా విధులు నిర్వహించి లక్ష్మీనరసింహం మడకశిర రెగ్యులర్ తాసిల్దార్ గా బదిలీ అయినట్టు సమాచారం. అలానే అమరాపురం తాసిల్దార్ గా నల చెరువు నుండి బదిలీపై రవికుమార్ వస్తు న్నట్లు విశ్వసనీయ సమాచారం. బదిలీపై వెళుతున్న తాసిల్దార్ లక్ష్మీనరసింహం పట్ల ప్రజల అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మంచి తాసిల్దార్ ను బదిలీ చేశారని ముఖ్యంగా పేద ప్రజలు చర్చించు కుంటున్నారు.

## లీగల్ మెట్రాలజీ అధికారుల దాడులు

### -రూ.25వేలు జరిమానా



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** లీగల్ మెట్రాలజీ అధికారులు కనేకల్ క్రాస్ నందు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అపరాధ రుసుముగా 25 వేలు జరిమానా విధించినట్లు ఇన్స్పెక్టర్ శంకర్ తెలిపారు. బెంగళూర్ బేకరీ నందు 600 ఎమ్మెల్ మిరిండియా కూల్ డ్రింక్ కొనుగోలు చేయగా 40 రూపాయలు ఎంఆర్పి రేటు ఉండగా 45 వేల రూపాయలకు విక్రయించాడనీ మరియు బిస్కెట్ ప్యాకెట్ ఎమ్మార్పీ 35 రూపాయలు ఉండగా 50 రూపాయలకు విక్రయించాడని ఈ బిస్కెట్ ప్యాకెట్ ఒకటి ఉంటే ఒకటి ఉచితంగా ఉంది అన్నారు. 15రూపాయల ఎక్కువ ధరకు అమ్మడముతో, ఇది లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం నేరం అని సదరు బేకరి యాజమాన్యం మీద అధిక ధర కేసు నమోదు చేసి, అపరాధ రుసుము ఆన్లైన్ ద్వారా 25వేలు కట్టించినట్లు ఆయన తెలిపారు. అధిక ధరలు అమ్మిన వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ శంకర్ తెలిపారు.

## రేపు ద్విచక్ర వాహనముల వేలం

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఈనెల13 అనగ రేపు ఉ.10 గం లకు 15 ద్విచక్ర వాహనాల వేలంపాట నిర్వహిస్తున్నట్లు పట్టణ సిఐ సాయిప్రసాద్, రూరల్ పోలీస్ స్టేషన్ నందు వేలంపాట ఉ. 11:30గం లకు నిర్వహిస్తున్నట్లు సీఐ శివగంగాధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ముందుగా ధరావతు రూ.3 వేల రూపాయలు చెల్లించి వేలంపాటలో పాల్గొనవచ్చు అని తెలిపారు.

## ఒరిజినల్ లింకు డాక్యుమెంట్లు పోయినవి

అనంతపురం జిల్లా అనంతపురం రూరల్ మండలం కాట్నే కాలువ గ్రామానికి చెందిన హెచ్. కాటమయ్య తండ్రి హెచ్. బాల పెద్దన్నకు సంబంధించిన ప్లాటు డాక్యుమెం ట్ నెంబర్ 2066/2016 సంవత్సరంలో అనంతపురం రూరల్ సబ్ రిజిస్టర్ కార్యా లయంలో రిజిస్టర్ చేయబడినది. అయితే హక్కుదారునిగా ఉన్న డాక్యుమెంట్ నెంబర్ 322/2017 సంబంధించిన లింకు డాక్యు మెంట్ కనపడలేదు. సంబంధిత డాక్యు మెంట్లు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది మొబైల్ నెంబర్లు :9912655157, 9912761996కు తెలియజేయగలరు.

## సహాయ పరికరాల గుర్తింపు శిబిరం స్థలం మార్పు

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము అర్బన్ నియోజకవర్గ పరిధిలోని వృద్ధులు, వికలాంగులకు సహాయ పరికరాల కోసం కృత్రిమ అవయవాల సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 14న పిటిసి మైదానంలో నిర్వహించాల్సిన ప్రత్యేక గుర్తింపు శిబిరంను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అదే రోజు కోర్టు రోడ్డులోని పోలీసు పరేడ్ గ్రౌండ్ మైదానంకు స్థల మార్పు చేస్తున్నట్లు జిల్లా విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి బి.వినోద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గంలోని వృద్ధులు, వికలాంగులు ఈ విషయాన్ని గమనించి ప్రభుత్వ ఆదేశాల మేరకు 14న ఉదయం 7 గంటలకు పోలీసు పరేడ్ గ్రౌండ్ మైదానంలోని ఉదయం 7 గంటలకు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనాలని ఏడి తెలిపారు. వివరాల కోసం ఫోన్ నెం. 08554-232380కు సంప్రదించాలని ఏడి బి.వినోద్ తెలియజేశారు.

## నాలుగో పట్టణ సిఐగా జగదీష్ బాధ్యతలు



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని నాలుగో పట్టణ సిఐగా జగదీష్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో అనంతపురం నగరంలోని రూరల్ పోలీస్ స్టేషన్ లో, సిసిఎస్ పోలీస్ స్టేషన్లలో పనిచేసిన అనుభవం సిఐ జగదీష్ కి కలదు .పిటిసి లో సి.ఎల్.ఐ , గా పని చేస్తూ జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బదిలీపై నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్కు వచ్చి బాధ్యతలు స్వీకరించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూస్తామని ,లాండ్ ఆర్డర్ కచ్చితంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటామని సిఐ జగదీష్ తెలియజేశారు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బంది సీఐ జగదీష్ కి స్వాగతం పలికి, కృతజ్ఞతలు తెలియజేశారు...

## రైతులకు సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ



గుమ్మగట్ట, మేజర్ న్యూస్ : రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు బుధవారం గుమ్మగట్ట మండల పరిధిలోని గుమ్మగట్ట గ్రామంలో రైతులకు సబ్సిడీ విత్తన వేరుశనగ కాయలు గ్రామ సర్పంచ్ కేకే విజయలక్ష్మి మండల కన్వీనర్ గిరి మల్లప్ప , సదాశివ, ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఆదుకోవాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర రైతాంగానికి 40 శాతం సబ్సిడీ తో వేరుశనగ విత్తనాలు అందించడం జరుగుతున్న దన్నారు. వ్యవసాయ శాఖ కార్యాలయం అధికారులు సంప్రదించి సబ్సిడీ వేరుశనగ విత్తనాలను ప్రతి రైతు తీసుకోవాలని అన్నారు .ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు గ్రామ ప్రజలు ఇతరులు పాల్గొన్నారు.

## కల్యంలో రైతులకు సబ్సిడీ వేరుశనగ పంపిణీ



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని కల్యం గ్రామంలో, తెదేపా సీనియర్ నాయ కుడు తిప్పేస్వామి, ఆర్బికె వ్యవసాయ సహాయకుడు ఓం శివ ప్రకాష్ ఆధ్వర్యంలో సబ్సిడీ వేరుశనగ విత్తనాలను బుధవారం రైతులకు అందించారు.. ఈ సందర్భంగా తిప్పేస్వామి మాట్లాడుతూ రైతులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ వేరుశనగ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ సబ్సిడీ వేరుశనగ విత్తనాలను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ సహాయకుడు ఓం శివ ప్రకాష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పరమేష్, నాయకులు బంకు పరమేష్, జైరాం, తదితరులు పాల్గొన్నారు.

## పాతజ్ఞాపకాలు నెమరు వేసుకొన్నా ఇంటర్ బ్యాచ్

### - యస్‌డిజి యస్ కళాశాల పూర్వ విద్యార్థులు

హిందూపురం మేజర్ న్యూస్: - దోస్త్ మేర దోస్త్ నువ్వే నా ప్రాణం అంటూ( 1972-74)యస్. డి. జి. యస్. కళాశాలలో చదివిన పాత విద్యార్థులు ఆనాటి మధురస్మృతులు ఆత్మీయ కలయికతో నెమరువేసుకొన్నారు. ఎక్కడెక్కడో రిటైర్డ్ అయినా అందరూ ఒకచోట చేరి చిన్ననాటి తీపి గుర్తులు గుర్తుకు తెచ్చుకొని ఆనందంతో అక్కున చేర్చుకొని ఆలింగణం చేసుకొన్నారు.వారు తిరిగిన ప్రాంతాలు అల్లరి ఆటలు పాటలు చదువు నేర్పిన ఉపాధ్యాయులు,చదివిన చదువులు, చేసిన ఉద్యోగాలు, పిల్లల చదువులు, వారి పిల్లల చదువులు ఆనాటి హృదయాల ఆనంద గీతం ఇదేలే ,ఇదేలే అంటూ తమ మధురమైన స్నేహాన్ని తీపిగుర్తులను ఒకరికొకరు పంచుకొన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం నందు దేవాంగం శంకరప్ప, సత్యనారాయణ, ఆనంద రెడ్డి, ధనలక్ష్మి శ్రీనివాసులు, అనంతరామ్, రమేష్, సుందర మూర్తి, మహీధర్ వెంకటరాజు , వారి మిత్ర బృందం పాల్గొన్నారు. ఈ సమ్మేళనం ఏర్పాటు చేసిన దేవాంగం శంకరప్ప, సత్యనారాయణ, ఆనంద రెడ్డికి వారి మిత్రబృందం కృతజ్ఞతలు తెలిపినారు.



# మెరిట్ మార్కులు, క్యాస్ట్ ఆధారంగా విద్యార్థులకు సీట్ల కేటాయింపు

### - సీట్లకు ఎంపికైన విద్యార్థులు వెంటనే పాఠశాలల్లో చేరాలి

### - ఉమ్మడి అనంతపురము జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలల కో - ఆర్డినేటర్ కె.జయలక్ష్మి



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురు జిల్లాలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు కోసం బ్రాగ్ సెట్ పరీక్షలో మెరిట్ మార్కులు, క్యాస్ట్ ర్యాం కుల ఆధారంగా రాష్ట్ర గురుకుల సొసైటి కార్యాలయ అధికారులు సీట్లు కేటాయింపు చేశారని ఉమ్మడి అనంతపురము జిల్లా అంబేద్కర్ గురుకుల పాఠశాలల కో ఆర్డినేటర్ కె.జయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదవ తరగతిలో ప్రవేశాలకు మొదటి, రెండవ విడత మెరిట్ జాబితాలో సీట్లకు ఎంపికైన విద్యార్థులకు ధరఖాస్తు సమయంలో ఇచ్చిన సెల్‌ఫోన్లకు సమాచారం చేరవేయడం జరిగిం దని, సమాచారం అందుకున్న సంబంధిత విద్యార్థులు తగిన డాక్యుమెంట్లు తీసుకెళ్లి ఆయా గురుకుల పాఠశాలలకు వెళ్లి సీట్లను ఖరారు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఇంటర్మీడియెట్‌లో ప్రవేశాలకు మొదటి విడత మెరిట్ లిస్ట్ విడుదలైందని, ఈ జాబితాలో సీట్లు పొందిన విద్యార్థులు కూడా వెంటనే తగిన సర్టిఫికెట్లు తీసుకెళ్లి ఆయా కళాశా లల్లో సీట్లు ఖరారు చేసుకోవాలన్నారు. చివరి తేదీ తరువాత వచ్చిన అడ్మిషన్లు పరిగణించబడవని, విద్యార్థులు సీట్లు ఖారారు చేసుకోకపోతే మెరిట్ లిస్ట్‌లో తరువాత జాబితాలో విద్యార్థులకు సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. గురుకుల ప్రవేశాల్లో సీట్ల కోసం ఎలాంటి సిఫార్సు లేఖలు పరిగణిం చబడవని, సీట్లు కేటాయింపు పూర్తి మెరిట్ ఆధారం గా జరుగు తుందని, ఎలాంటి మధ్య వర్తులను ఆశ్రయించవద్దని, తరువాత అడ్మిషన్లకు సంబంధించి ఏదైనా సమాచారాన్ని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తామని కన్వీనర్ కె.జయలక్ష్మి తెలిపారు.

# సంక్షేమమే లక్ష్యం.. అభివృద్ధే అజెండా..!

### - ఎన్డీయే ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతోంది - గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం

పామిడి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధే అజెండాగా దూసుకుపోతోందని గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. మండలంలోని పెన్నప్ప గుడి వద్ద బుధవారం టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ తో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్డీయే ప్రభు త్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా ఉన్నప్పటికీ సంక్షేమం, అభివృద్ధిలో ఏమాత్రం లోటు చేయడం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో వెయ్యి రూపా యలు ఫింఛన్ పెంచితే ఎన్డీయే ప్రభుత్వం అధికారం చేపట్టగానే వెయ్యి రూపా యలు పెంచుతూ గడిచిన రెండు నెలలకు పెంచిన ఫించన్ మొత్తంను లబ్దిదారు లకు అందజేసిం దన్నారు. త్వరలోనే తల్లికి వందనం ఇచ్చి విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటునందిస్తోందన్నారు. ఇప్పటికే ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తోందన్నారు. అంతేకాకుండా అభివృద్ధిలోనూ ఏమాత్రం వెనకడుగు వేయడం లేదన్నారు. గుంత కల్లు నియోజకవర్గంలో ఈ ఒక్క రోజే (11న) పామిడి మండలంలో పామిడి-వజ్రక రూరు రోడ్డు నుంచి వంకరాజుకాలువకు రూ.1.98కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం, అలాగే పామిడి కస్తూరిభా గాంధీ బాలికా విద్యాలయంలో రూ.1.60కోట్లతో అధనపు వసతి గృహాల నిర్మాణం, అదేవిధంగా ఎన్హెచ్ 44వ జాతీయ రహదారి నుంచి ఎదురూరు గ్రామానికి రూ.97.85లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం అభివృద్ధి పనులు చేపట్ట మన్నారు. అంతేకాకుండా గుంతకల్లు పట్టణం, మండలంలోనిగ్రామీణ ప్రాంతాలలో సుమారు రూ.8.60కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు చేశామన్నారు. ఎన్నో ఏళ్లుగా పాతుకుపోయిన సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి పథంలో గుంతకల్లు నియోజకవర్గాన్ని ఉరకలెత్తించడం ఎంతో సంతోషం గా ఉందన్నారు.



### ప్రతి కార్యకర్తకు సమన్యాయం చేస్తా..

నేను ఒకే కులానికి ప్రాధాన్యత ఇచ్చే వాడిని కాదు. సార్వత్రిక ఎన్నికల్లో శ్రమించిన ప్రతి కార్యకర్తకు సమన్యాయం చేస్తానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొ న్నారు. స్థానిక ఎన్నికల సమయం దగ్గర పడుతోంది. వర్గాలు వద్దు.. అందరూ కలిసి కట్టుగా ఏకతాటిపైకి వచ్చి విజయం సాధించాలని ఎన్డీయే నాయకులు, కార్యకర్త లిలకు సూచించారు. అంతకు ముందు పలు అభివృద్ధి పనులకు భూమిపూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధరమూర్తి, ఎంపీడీఓ తేజోత్స్న, ఎంపీటీసీ సువర్ణ, సర్పంచు తలారి లక్ష్మిదేవి, టీడీపీ నాయకులు బొల్లు శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ చౌదరి, గౌస్ పీరా , సంజీవకుమార్, ఈరప్ప యాదవ్, రమేష్ నాయక్, దుబ్బన్న, ఆనంద్, సుదర్శన్, జనసేన నాయకులు ధనుంజయ, సూర్యనా రాయణ తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురంలో జర్నలిస్టుల ఆందోళన

### APWJF ఆధ్వర్యంలో జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమం




అనంతపురము, కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జిల్లాలో పని చేస్తున్న ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు 3సెంట్ల ఇంటి స్థలంతో పాటు ఇళ్ల నిర్మాణం, ఉద్యోగ భద్రత కల్పించాలని APWJF జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజినేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలపై ఇవాళ నాయకులతో కలిసి రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందజేశారు. అన్ని పత్రికలు, టీవీ ఛానల్స్‌కు చెందిన జర్నలిస్టులు “డిమాండ్స్ డే లో భాగంగా జర్నలిస్టులు వినతి పత్రం సమర్పించారు. అనంతరం రెవెన్యూ అధికారి ద్వారా ప్రభుత్వానికి తమ డిమాండ్లను వినిపించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజినేయులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళ జర్నలిస్టులు వివిధ సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని.. ఎన్నికల ముందు ప్రతి పార్టీ జర్నలిస్టుల సమస్యలను పరిష్కారిస్తామని హామీలు ఇవ్వడం తప్ప.. ఎక్కడా నెరవేర్చింది లేదన్నారు. ఈ సార్వత్రిక ఎన్నికల ముందు కూడా కూటమి జర్నలిస్టులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. అక్రిడిటేషన్లతో పాటు సంస్థల నుంచి గుర్తింపు కార్డులు, ఇంటి స్థలాలు, ఇళ్ల నిర్మాణం, ఆరోగ్య బీమా వంటి డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో దశల వారిగా ఉద్యమాలు చేస్తుందని రేపటి రామాంజినేయులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు జయప్రకాష్, నాగభూషణ్ , వేణుగోపాల్ , నాయుడు, శ్రీరాములు, సూర్య, రామాంజనేయులు, శ్రీనివాసు లు, జగదీశ్, కేశవ, రవీంద్ర, ఉపేంద్ర, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్ వాహనంలో ప్రసవం.. తల్లి, బిడ్డ క్షేమం

తలుపుల, మేజర్ న్యూస్ :తలుపుల మండలం కేంద్రంలోని ప్రకాష్ నగర్ కు చెందిన కృపావతి పురిటి నొప్పులు రావడంతో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావడం జరిగింది. ఆస్పత్రి వైద్యులు కదిరి ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించడం జరిగింది. తలుపుల నుంచి భవ్య హెల్త్ సర్వీస్ 108 నందు కదిరి ఆసుపత్రికి తీసుకెళుతుండగా మార్గమధ్యంలోనే 108 ప్రసవం అయినట్లు 108 సిబ్బంది తెలిపారు. ఆడ పిల్ల జన్మించిం దని, తల్లి బిడ్డ ఆరోగ్యకరంగా ఉన్నట్లు సిబ్బంది తెలియజేశారు.



## పులమతిలో గోకులం షెడ్ ప్రారంభోత్సవం



లేపాక్షి, మేజర్ న్యూస్: మండలంలో పులమతి పంచాయతీలో తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారుల సమక్షంలో బుధవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన గోకులం షెడ్డును, నీటి తొట్టె ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లేపాక్షి మండల టిడిపి కన్వీనర్ అభిలాష్, మారుతి ప్రసాద్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు ఆదుకోవడమే ప్రభుత్వ ధ్యేయమని, పులమతి ప్రధాన రహదారి కూడా నిర్మించడానికి త్వరగా తీసుకుంటున్నారని, కల్వర్టు నిర్మాణానికి కూడా చొరవ తీసుకుంటున్నారని, గ్రామంలో ఏ సమస్య వచ్చినా కూడా మా దృష్టికి తీసుకురావాలని, ఏ కార్యకర్త కూడా ఇబ్బంది పడకూడదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం నాయకులు, స్థానిక సర్పంచ్ అశ్వర్థ నారాయణ, ఎన్ఆర్ఈజీవి అధికారులు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కూలడానికి సిద్ధంగా ఉన్న ఆర్ఎం కార్యాలయం

### – అరచేతిలో ప్రాణాలతో ఉద్యోగుల విధులు

### – ఎప్పుడు ఊడి పడుతుందో అంటూ ఉద్యోగుల తీవ్ర ఆందోళన



అనంతపురము, కలెక్టరేట్ మేజర్ న్యూస్ : నగరంలోని ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం కూలడానికి సిద్ధంగా ఉంది. కార్యాలయం ప్రాంగణంలో పెచ్చులూడుతూ ఎప్పుడు మీద పడుతుందో అనే భయభ్రాంతులతో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని విధులు నిర్వహించాల్సిన దౌర్భాగ్యమైన పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వంలోకి ఆర్టీసీని విలీనం చేసిన నేపథ్యంలో వారి ఉన్నత ప్రమాణాలు పెరుగుతాయని తమ జీవితాలు అన్యోన్యంగా ఉంటాయని భావించారు. కానీ ప్రస్తుతం అక్కడ పరిస్థితి పూర్తి దయనీయంగా మారింది. గతంలో ఆర్టీసీ బస్టాండ్ గా ఉన్న ప్రస్తుత ఆర్ఎం కార్యాలయం పాత బిల్డింగ్ లో కొనసాగిస్తూ అధికారులు ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. ఎప్పుడు పైనుంచి సిమెంట్ పిల్లలు మీద పడతాయో అని ఉద్యోగులు తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తగిన చొరవ చూపాలని కోరుతున్నారు.

## పశువుల నీటి తొట్టెలు ప్రారంభం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: పశువులకు నీరు అందించడం కోసం ఆత్మకూరు మండలంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించిన 30 నీటి తొట్టెల ను ఆత్మకూరు మండల టిడిపి కన్వీనర్ శ్రీనివాసులు, ఇంచార్జీ ఏపీఓ వెంకటనారాయణ, హిందూపురం పార్లమెంటు అధికార ప్రతినిధి శశాంక్ బాబులు బుధవారం ప్రారంభించారు. వేసవి కాలం లో పశువులు త్రాగడానికి నీటి సమస్య లేకుండా చేసేందుకు మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ ప్రత్యేక చొరవ తీసుకొని మండలానికి 40 నీటి తొట్టెలు మంజూరు చేయించిందన్నారు. మండలంలో నిర్మాణం పూర్తి అయిన 30 తొట్టెలును ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటనారాయణ, అక్కులప్ప, రవీంద్రారెడ్డి, కొండారెడ్డి, గోపాలరెడ్డి, లక్ష్మీదేవమ్మ, దాసు , సుధాకర్,పోతన్న, సుధాకర్ రెడ్డి ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## డిప్యూటీ హెల్త్ ఎడ్యు కేషన్ ఆఫీసర్లుగా హోదా మార్పుపై అభినందించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం వైద్య ఆరోగ్యశాఖలో సుదీర్ఘకాలం పాటు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించే వైద్య సిబ్బందికి నూతన వ్యాధులు ఇతర అంశాలపై అవగాహన కల్పిస్తూ సేవలందిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ క్యాడర్ ఉద్యోగులను ఇకపై డిప్యూటీ హెచ్ఎడ్యుకేషన్ ఆఫీసర్లుగా పేరు మార్పు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక జీఓ జారీ చేసింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ హెల్త్యుకేటర్స్ సర్వీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అనంతపురం జిల్లా అధ్యక్షులు సి.సుబ్రహ్మణ్యం, కార్యదర్శి యు. వెంకటరమణ, కోశాధికారి ఎన్. వేణుగోపాల్, మహమ్మద్ షఫీ, సహాయ అధ్యక్షులు మహాపర్వీన్, కే. లక్ష్మి నారాయణ, జె. సత్యనారాయణ, విజయభాస్కర్, సి.వెంకటేష్, విజయ భారతి, కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి నీ కలసి జి.ఓ కాపీ 64 ను అందచేయడంజరిగింది ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జిల్లా లోని డిప్యూటీ హెచ్ఎడ్యుకేషన్ ఆఫీసర్ల కు అభినందించడం జరిగింది.



## ఆర్థిక సంక్షోభంలోనూ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం

### – దాదాపు కోటి రూపాయల పనులు ప్రారంభోత్సవం – ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



గాండ్లపెంట, మేజర్ న్యూస్: పల్లె పండుగ–2 వ విడత కార్యక్రమంలో భాగంగా గొడ్డువెలగల పంచాయతీ లో బుధవారం పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలలో కదిరి నియోజకవర్గం శాసనసభ్యుడు కందికుంట వెంకట ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై.. మొదట అంగన్వాడి కేంద్రం, బోరు మోటర్ ప్రారంభోత్సవం, అనంతరం పశువుల నీటి తొట్టి ప్రారంభోత్సవం చేశారు. రాములవారి దేవస్థానం నిర్మాణం కొరకు భూమి పూజ కార్యక్ర మాలను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సొంత నిధులతో నిర్మాణం చేసినటువంటి రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ, అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విడతల వారీగా పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా విడతల వారిగా కాకుండా పెంచిన పింఛన్లు ఒకేసారి అమలు చేసిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వ మని దేశంలో ఎక్కడా లేనివిధంగా పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఆంధ్ర రాష్ట్రంలో జరుగుతోందన్నారు. అదేవిధంగా రెండు రోజుల్లో తల్లికి వందనం కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ అభివృద్ధి ని, సంక్షేమాన్ని తన సమర్థవం తమైన ఆలోచన విధానంతో ముందుకు తీసుకెళ్తున్నారని, కూటమి ప్రభుత్వం పాలనలో రాష్ట్రం ప్రగతి వైపు పరుగులు తీస్తోందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అంతే కాకుండా గొడ్డ వెలగల పంచాయతీ తెలుగుదేశం పార్టీ కంచుకోటని, మారుమూల గ్రామమైన గొడ్డ వెలగల గ్రామానికి ప్రత్యేక చొరవ చూపి మరిన్ని నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని, పటిష్టమైన నాయకత్వ లక్షణాలు ఉన్నటువంటి నాయకులు గొడ్డ వెలగల గ్రామంలో ఉన్నారని, పంచాయతీ ప్రజలు ఎప్పటికీ తెలుగుదేశం పార్టీకి వెన్నుదన్నుగా ఉండాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండ ల కన్వీనర్ సీఎం కొండయ్య, ఎంపీపీ గజ్జల సోమశేఖర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరమణ రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కేశవరెడ్డి, జనసేన నాయకురాలు సత్యవతమ్మ , సర్పంచ్ శివప్ప నాయుడు, మాజీ సర్పంచ్ గొడ్డ వెలగల ప్రసాద్, మాజీ ఎంపీపీ కంబయ్య, మాజీ సర్పంచులు వెంకటేష్ ,కాకర్ల రవీంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ వీరమనాయుడు, నరసింహులు(చిన్నోడు), స్కూల్ కమిటీ చైర్మన్ రెడ్డి నాయక్ , మాజీ కో ఆప్షన్ సికిందర్,రామాంజనేయులు రెడ్డి, బోర్ వెల్స్ రవి, అక్రమ్ భాష, దాసిరెడ్డి ,పెద్ద ఆంజనేయులు, బుసన గారి సూరి, ఐ టిడిపి పవన్ అధికారులు తహశీల్దార్ బాబు రావు, ఎంపీడీఓ వెంకటరామిరెడ్డి, ఏపీవో చంద్రశేఖర్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, ఈసీ ఆనంద్, ఆర్.ఐ అశోక్ చక్రవర్తి, రెవెన్యూ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ వేరుశనగ విత్తనాన్ని సద్వినియోగం చేసుకోండి

### – విత్తనం పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవన్న పరిటాల సునీత

### – రామగిరి రైతు సేవా కేంద్రం వద్ద వేరుశనగ విత్తన పంపిణీ



**రామగిరి మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అందించే సబ్సిడీ వేరుసెనగ విత్తనాన్ని సద్వినియోగం చేసుకోవాలని.. రైతులకు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరిలోని రైతు సేవా కేంద్రంలో వేరుసెనగ విత్తన పంపిణీని ఆమె ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా విత్తనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో డబ్బు వెచ్చించి రైతుల కోసం సబ్సిడీ పై వేరుసెనగ విత్తనం అందిస్తోందన్నారు. రైతులు విత్తనం తీసుకునే ముందు నాణ్యత చూసుకోవాలన్నారు. నాణ్యత లేని విత్తనం ఇస్తే వెంటనే దానిని తిరిగి వెనక్కు ఇవ్వాలన్నారు. విత్తనం వేసే వారు మాత్రమే దీనిని తీసుకోవాలని.. అలా కాకుండా బ్లాక్ మార్కెట్ కు తరలించే ప్రయత్నం చేయవద్దని కోరారు. కొందరు దళారీలు ప్రభుత్వ సబ్సిడీ విత్తనాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరోవైపు ఎన్టీఎస్ గేట్ నుంచి రామగిరికి వెళ్లే ప్రధాన రహదారి నుంచి పాపిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డును ఎమ్మెల్యే సునీత ప్రారంభించారు. 60లక్షల ఈపీపీ నిధులతో 1కిలోమీటర్ బి.టి.రోడ్డును నిర్మించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్థులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆమె అధికారులు, మండల, పంచాయతీ నాయకులు, కార్యకర్తలతో కలసి రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు మాజీ ఎంపీపీ పరందామా యాదవ్ మండల ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు మండల కన్వీనర్ సుధాకర్ టీడీపీ ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు టిడిపి నాయకులు గుర్రం శ్రీనివాసులు రైతు సంఘం అధ్యక్షులు పూజారి అక్కులప్ప గ్రామ కమిటీ అధ్యక్షులు కే విశ్వనాథ్ బీసీ సెల్ అధ్యక్షుడు చిత్తరంజన్ నాగేష్ నాయుడు నరసయ్య దుర్గప్ప మండల స్థాయి అధికారులు ఎంపీడీవో గంగావతి తాసిల్దార్ జమీల్ భాష వ్యవసాయ శాఖ అధికారి కవిత యు ఆర్ డి కమలాబాయి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు సరుకులు పంపిణీ..



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** బుక్కరాయసముద్రం మేజర్ పంచాయతీ గ్రామంలో పంచాయతీ కార్మికులుగా పనిచేస్తూ ఇటీవల మరణించిన పవన్ కుమార్, పక్షపాతంతో ఉన్న నల్లప్ప అపెండిక్స్ ఆపరేషన్ వల్ల ఇబ్బందులు పడుతున్న ఎర్రాగయ్య , క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తాడిపత్రి సూరమ్మ, చింతామణి వెంకటలక్ష్మి లకు ఒక్కొక్కరికి 100 కేజీల బియ్యం, రూ . 2500 అంగడి సరుకులు, కూరగాయలు, ఆకుకూరలు, ఖర్చుల కోసం రూ. 1000లు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ, సిఐటియు అనుబంధ సంఘాల నుండి ఇందిరా గాంధీ నగర్ కాలనీ లో ఉన్న దాతల నుండి సేకరించిన బియ్యాన్ని సరుకులను బాధిత కుటుంబాలకి ఖర్చులకోసం ఇవ్వడం జరిగింది. రెక్కల కష్టం మీద ఆధారపడి జీవిస్తున్న అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఈ ఐదుగురు కుటుంబాలకి మానవతా సహాయంగా ఇవ్వడం జరిగిందని పేదలు అనారోగ్యాల వల్ల తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురై రోజువారి జీవనానికి కూడా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి వారికి కాలనీలోని కొద్ది మంది దాతలు ఆటో,హమాలి భవన నిర్మాణం అంగన్వాడి రైతు వ్యవసాయకానికి సంఘాల సహకారంతో సాయం చేయడం జరిగిందని పేదోడికి తమ పరిధిలో చేయగలిగిన సహాయాన్ని అందించారన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏ పార్వతి కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ నల్లప్ప పండ్లతోటల రైతు సంఘం జిల్లా కార్యదర్శి వి శివారెడ్డి రైతు సంఘం నాయకులు ఆర్ కుల్లాయప్ప సిఐటియు మండల కార్యదర్శి సి నాగేంద్ర గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు ఎర్ర కొండప్ప సుబ్రహ్మణ్యం నాగరాజు బాలప్ప నాగేంద్ర వెంకటమ్మ లక్ష్మీదేవి పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

# మందులు లేకుండా ఆరోగ్యాన్ని కాపాడేది యోగా ఒక్కటే

**-యోగా జీవిత విధానం కావాలి**
**-మంత్రి సత్య కుమార్ యాదవ్.**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ఎటువంటి మందులు వాడకుండానే ఆరోగ్యాన్ని కాపాడేది ఒక్క యోగా తోనే సాధ్యమవుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం ధర్మవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమాన్ని మంత్రి ప్రారంభించారు. తొలుత మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ యోగాంధ్ర మహోత్సవాల్లో భాగంగా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం జిల్లాలోని అనేక ప్రాంతాలలో యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగ ఔత్సాహికులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలో ఈనెల జూన్ 21 నాటికి కనీసం 2 కోట్ల మందికి యోగాసనాలను నేర్పించేందుకు ప్రతి గ్రామం , పట్టణంలోనూ యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే సుమారు రెండు కోట్ల 25 లక్షల మంది దాకా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో మే 21 నుండి జూన్ 21 వరకు ప్రతి గ్రామ సచివాలయస్థాయి నుండి జిల్లా పట్టణ కేంద్రం వరకు యోగ కార్యక్రమాలు జరుగుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రజలకు యోగ పై అవగాహన కల్పించే విధంగా ర్యాలీలు ,వ్యాసరచన పోటీలు, పెయింటింగు, క్విజ్, రంగోలి వంటి కార్యక్రమాలను కూడా జరుగుతున్నట్లు తెలిపారు. అనంతరం ధర్మవరం నకు చెందిన బాపు బాలాజీ శ్రీ లలిత నాట్య మండలిలో చిన్నారులు ప్రదర్శించిన యోగా సాంస్కృతిక నాట్య కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, జిల్లా ఎస్పీ శ్రీమతి వి రత్న, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జనసేన నాయకులు చిలకం మధుసూదన రెడ్డి, మహిళా నాయకురాలు జయశ్రీ, ఆర్డీవో మహేష్ ,డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య, జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఉదయ భాస్కర్, పర్యాటక శాఖ మేనేజర్ ప్రతాపరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ జిల్లా అధికారులు స్వచ్ఛంద సేవా సంస్థలు ఉద్యోగులు, తదితరు లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యోగాంధ్ర కార్యక్రమం జరిగే స్థలం పరిశీలించిన జాయింట్ కలెక్టర్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో ఈ నెల 11వ తేదీ బుధవారం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ధర్మవరం చేరుకొని, ప్రభుత్వ బాలుర క్రీడా మైదానంలో ఏర్పాటు చేస్తున్న వాటిని వారు పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ యోగాంతర కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు తరలి వచ్చే విధంగా గట్టి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఏర్పాట్ల పనితీరుపై మాట్లాడుతూ మంగళవారం రాత్రిలోపే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. అన్ని వసతులు ఉండే విధంగా శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ చేతన్, మంత్రి సత్య కుమార్ యాదవ్, వివిధ ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారని, ప్రోటోకాల్ ప్రకారం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. తాగునీటి వసతి, మెడికల్ ఏర్పాటు, అన్ని వసతులు సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, తహసిల్దార్ నటరాజ్, ఎంపీడీవో సాయి మనోహర్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# బసంపల్లిలో ఏరువాక ప్రారంభం

**-రూ.40లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే**



**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్** మండలం లోని బసంపల్లి గ్రామంలో ఏరువాక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. బసంపల్లిగ్రామంలో ఏరువాక కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. రైతు చెంద్రాయుడు పొలంలో రైతులు, అధికారులతో కలిసి ఏరువాకను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులందరికీ ఏరువాక శుభాకాంక్షలు తెలపారు. ఎర్రటి బంగారం లాంటి నేలల్లో రైతుల మధ్య ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. బసంపల్లి గ్రామంలో 40లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఆమె ప్రారంభించారు. అలాగే 35వేలతో నిర్మించిన పశువులు, గొర్రెలు, మేకల దాహార్థి తీర్చడానికి మంచినీటి తొట్టెను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్థులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాప్తాడు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నట్టు చెప్పారు. రాప్తాడు నియోజకవర్గంలో కూడా గత ఐదేళ్లలో చేయని పనులను ఈ ఏడాది కాలంలోనే చేసి చూపిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కిష్టప్ప నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

## శాఖల సమన్వయంతో

# ధర్మవరం అభివృద్ధిలో వేగం

**-సమీక్ష సమావేశంలో మంత్రి సత్య కుమార్ యాదవ్**

**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజలకు నాణ్యమైన సౌకర్యాల అందుబాటుకు అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని ఎన్డీయే కార్యాలయంలో విద్యుత్ శాఖ, పంచాయతీ రాజ్, రోడ్లు-భవనాలు, వైద్య ఆరోగ్యశాఖల అధికారులతో వరుస సమీక్షలు నిర్వహించారు. ఈ సమీక్షల ద్వారా మంత్రి అన్ని రంగాలలో ప్రస్తుత పరిస్థితులను సమీక్షించి, సమర్థవంతమైన అమలుకు కీలక ఆదేశాలు జారీ చేశారు. విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షలో, సబ్‌స్టేషన్ల నిర్మాణాలు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాట్లు, విద్యుత్ స్తంభాల అవసరాలు, పంపిణీ వ్యవస్థలో తలెత్తుతున్న సమస్యలపై విపులంగా చర్చ జరిగింది. ఇప్పటికే మంజూరైన నిధులతో రోడ్ల నిర్మాణాలు నిర్దిష్ట సమయంలో పూర్తి చేయాలని, అధికారులను ఆదేశించారు. ధర్మవరం ఏరియా హాస్పిటల్‌లో వైద్య సౌకర్యాలు, యంత్రాలు, మందుల లభ్యత, సిబ్బంది పనితీరు వంటి అంశాలను సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా విద్యుత్ శాఖ అధికారి యస్.ఈ సంపత్ కుమార్, సత్యసాయి జిల్లా పంచాయతీరాజ్ గ్రామీణ రోడ్ల శాఖ అధికారులు, ధర్మవరంలోని ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాధవి మరియు సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.



# వడ్డే ఓబన్న చిరస్మరణీయుడు

**-మంత్రి సత్య కుమార్ యాదవ్**



**ధర్మవరం మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని సెరి కల్చర్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్నకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా పూలమాల వేసి, ఆయన విగ్రహానికి అభివాదం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ వడ్డే వొబ్బన్న భారత స్వాతంత్ర్య ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే యోధుడు. నిజజీవితంలో ధైర్యం, త్యాగం, న్యాయం పట్ల అచంచలమైన నిబద్ధతను ప్రదర్శించిన వీరుడు వడ్డే ఓబన్నా అని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు జై శ్రీ, భక్తవత్సల నాయుడు, తోపుదుర్తి వెంకటరాముడు, పల్లపు రవీంద్ర, పల్లపు శివశంకర్, వడ్డే శీను, కంచుపు నారప్ప, మల్లికార్జున, రాజు, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ మహాసభల జయభేరి ముగించడానికి గ్రామస్థాయి శంఖారావం



**బత్తలపల్లి మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం నందు మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, చేతి వృత్తుదారుల రాష్ట్ర అధ్యక్షులు జింక చలపతి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పోరాటాలకు సిద్ధం చేస్తూ భవిష్యత్తులో ప్రజా పోరాటాలు నాంది కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలతో గద్దెనెక్కి సంవత్సరం గడుస్తున్న ఇప్పటివరకు ఎలాంటి సంక్షేమ పథకం అందించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కుల్లాయప్ప ,మండల కార్యదర్శి వెంకటేష్ ,దళిత హక్కు పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు సన్న పెద్దన్న నాగభూషణ తాడిమర్రి మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# వేరుశనగ విత్తన పంపిణీ



**రొద్దం, మేజర్ న్యూస్ :** మండలంలోని తురకలాపట్నం రైతు సేవ కేంద్రంలో బుధవారం ఖరీఫ్ - 2025 సీజన్ సంబంధించి వేరుశనగ విత్తనాలను తెదేపా నాయకులు మాధవ నాయుడు, ఈ చిన్నప్పయ్య, కన్వీనర్ నరహరి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. రొద్దం మండలానికి 879 క్వింటాళ్లు కేటాయించడం జరిగిందని కావలసిన రైతులు రైతు సేవా కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి నివేదిత రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్ చౌదరి, వీరాంజనేయులు, ఈసీ హరీష్, చెన్నకేశవులు, చిరంజీవి, వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కళాజ్యోతి నూతన కమిటీ ఏర్పాటు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కళాజ్యోతిలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా సర్వసభ్య సమావేశమును ఏర్పాటు చేసుకోగా, ఈ సమావేశంలో కుంటిమల నారాయణను ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షులు ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడంలో భాగంగా గౌరవ అధ్యక్షులుగా పి వెంకటనారాయణ, గౌరవ సలహాదారులుగా ఎస్. రామకృష్ణ, ఉపాధ్యక్షులుగా జగ్గా వేణుగోపాల్, కార్యదర్శిగా బాలకొండ రామకృష్ణ, సంయుక్త కార్యదర్శిగా పాగాల అశ్వత్థ నారాయణ, కార్యవర్గ సభ్యులుగా కే. రమేష్ బాబు, గూడూరు మోహన్దాస్, డి. రాంప్రసాద్, జి .పెద్దారెడ్డి, కె. మధుసూదన్, సి. రామన్న, టి. సూర్యనారాయణ రెడ్డి, మాయ కుంట్ల ఆదినారాయణలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ వారు మాట్లాడుతూ కళాజ్యోతి చేస్తున్న వివిధ కార్యక్రమాలను మరింత అభివృద్ధి దిశలో వెళ్లేందుకు తమ వంతుగా కృషి చేస్తామని తెలిపారు.

## విద్యార్థికి ఘనంగా సత్కరించిన ఉపాధ్యాయులు



లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రం లోని మహాత్మ జ్యోతి పూలే గురుకుల పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంకు గాను పదవ తరగతి లో 578 మార్కులు సాధించి, షైనింగ్ స్టార్ అవార్డు పొందినట్లు పాఠశాల కళాశాల ప్రధాన ఆచార్యులు పిఆర్ సుందర్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా కొత్త చెరువు వెంకటేశ్వర కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పుట్టపర్తి జిల్లా కలెక్టర్ చేతన్ చేతుల మీదుగా 20,000 రూపాయలు చెక్కును విద్యార్థి ఎన్. జనార్దన్ కి అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యందు విద్యార్థి ఎన్ . జనార్ధన్ ను పాఠశాల యాజమాన్యం ఘనంగా సత్కరించడం జరిగింది. ప్రిన్సిపాల్ సుందర్ రాజు మాట్లాడుతూ బాగా చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలి అన్నారు. భవిష్యత్తులో సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు జయసింహ నాయుడు, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ చందన, ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ టీ. ముస్తఫా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిబి ముక్త్ భారత్ క్యాంపెయిన్

అమరాపురం మేజర్ న్యూస్ : మండల పరిధిలోని హేమావతి పి హెచ్ సి పరిధిలో గల ఉదుగూరు గ్రామంలో హేమావతి పిహెచ్సి డాక్టర్ భార్గవ్ మరియు టిబి సూపర్వైజర్ సాయి కృష్ణ ఆధ్వర్యంలో ఇంటెన్సిఫైడ్ టి బి ముక్త్ భారత్ క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు. టీబి ని గుర్తించడం పై వారు మాట్లాడుతూ ఇందులో రెండు వారాలకు మించి దగ్గు, రెండు వారాలకు మించి జ్వరం మరియు బరువు తగ్గడం ఇవన్నీ టి బి లక్షణాలుగా వివరించారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు ఈ లక్షణాలతో ఉన్నవారు గళ్ళ పరీక్ష చేయించు కోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎమ్ రక్షిత, ఎంఎల్ హెచ్పి పవిత్ర , ఆశా వర్కర్లు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ఐగా పదోన్నతి పొందిన నేలకోటప్పను సన్మానించిన రెవెన్యూ అధికారులు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు తహసీల్దార్ కార్యాలయం నందు సీనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న నేల కోటప్ప ఆర్ ఐ గా పొందారు. బుధవారం పదోన్నతి పొందిన ఆర్ఐ నేలకోటప్పను తహసీల్దార్ కార్యాలయ అధికారులతో పాటు వీఆర్వోలు ఇతర అధికారులు పూలమాలలు వేసి దృశ్యాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అన్ని పదోన్నతి పొందిన ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాన్వెంట్‌కు వద్దు.. అంగన్వాడికి చేర్పించండి



అగళి మేజర్ న్యూస్ : ఐదేళ్ల లోపు పిల్లలను కాన్వెంట్లకు చేర్పించకుండా అంగనవాడి కేంద్రాల్లో చేర్పించాలని కోరుతూ ఇంటింటికీ తిరిగి తల్లిదండ్రు ల్లో పి. బ్యాడిగెర పంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్లు అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన జూన్ 9వ తేదీ నుంచి 17వ తేదీ వరకు అంగనవాడి పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా ప్రతి అంగనవాడి సెంటర్లలో ప్రతి అంగన్వాడీ కార్యకర్తలు బాల బాలికలు ఐదేళ్ల లోపు పిల్లలు అంగన్వాడీ కేంద్రాల్లో ఐదేళ్లు దాటితే పాఠశాలలో ఉండాలని నినాదంతో గ్రామాల్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగనవాడి పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈనెల 12వ తేదీన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ సెంటర్లలో నిర్వహిస్తున్నట్లు అంగనవాడి కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి కార్యకర్తలు భాగ్యమ్మ, రమామణి,వెంకటమ్మ, నరసమ్మ,సావిత్రమ్మ, జయమ్మ,శిల్ప, రంగమ్మ, శోభారాణి,అనసూయ తదితరులు పాల్గొన్నారు.

## ఓడిసి ఎంపీడీవోగా శివరామ ప్రసాద్ రెడ్డి బాధ్యతలు స్వీకరణ..



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండల ఎంపీడీవోగా జి. శివరామ ప్రసాద్ రెడ్డి బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ప్రభుత్వం చేపట్టిన బదిలీల్లో భాగంగా ఓడిసి మండల ఎంపీడీవోగా బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు. మండలం లో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నూతన ఎంపీడీవో పేర్కొన్నారు. బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో కు కార్యాలయ అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## వికసిత్ కృషి సంకల్ప యోజన అవగాహన



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : ఓబులదేవరచెరువు, కొండకమర్ల లో బుధవారం రైతు సేవా కేంద్రాల నందు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు వ్యవసాయం లో తక్కువ పెట్టుబడి తో ఎక్కువ ఆదాయం ఎలా సాధించాలి అని రైతులకు సూచనలు అందజేశారు . ఈ సీజన్‌లో వేరుశనగ పంటకు ప్రత్యామ్నాయంగా కంది, ఆముదము పంటలు వేసుకోవాలి అని ఆముదంలో ఎస్ సి హెచ్ -5 వర్షాధారం ద్వారా ఎకరాకు 5 నుంచి 6 క్వింటాల్ దిగుబడులు ఇస్తుంది అని తెలియజేశారు. అలాగే పండ్ల తోటల నందు పచ్చిరొట్ట ఎరువులు వేయడం వలన మొక్కలకు మంచి పోషకాలు అందుతాయి అని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం లో ఘన జీవామృతం తయారీ గురించి తెలియజేశారు. వేరుశనగలో అధిక దిగుబడులు ఎలా పొందాలి అని రైతులకు సూచనలు అందజేశారు. వ్యవసాయ శాఖ , ఉద్యాన,పాడి పరిశ్రమల శాఖల నందు ప్రస్తుతం జరుగుతున్న పథకాల గురించి, పశువులకు వచ్చే వ్యాధులు వాటికి తీసుకోవాల్సిన వైద్య మెళకువలు రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, మాధవి హార్టి కల్చర్ శాస్త్రవేత్త, మురుగన్ ( భారతీయ నూనె గింజల పరిశోధన కేంద్రం హైదరాబాద్) సెరికల్చర్ ఏడీఏ శివరామ్ నాయక్, మండల వ్యవసాయ అధికారి ఇలియాజ్ మహమ్మద్, ఉద్యాన అధికారి లావణ్య, సేరికల్చర్ అధికారి మస్తాన్ ఆత్మ సిబ్బంది మౌనిక, సిబ్బంది లలిత, వరలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## రైతులకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ

### - త్వరలోనే అన్నదాత సుఖీభవ నిధులు జమ - టీడీపీ మండల కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రం వద్ద బుధవారం రైతులకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల కన్వీనర్ శ్రీనివాసులు, మండల కోఆర్డినేటర్ రంగారెడ్డి, మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ హాజరయ్యారు. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి మండల కన్వీనర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ లో రైతులకు పంట సాగు చేసుకోవడానికి సబ్సిడీతో విత్తన వేరుశనగ కాయలను పంపిణీ చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్ర బాబు బాధ్యతలు చేపట్టిన మొదటి నెలలోనే దేశ చరిత్రలో లేని విధంగా సామాజిక పింఛన్లు పెంచే అందజేయడం జరిగిందన్నారు. అలాగే దీపం పథకం కింద మూడు ఉచిత సిలిండర్లు అందజేస్తున్నట్లు వివరించారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా తల్లికి వందనం పథకం ద్వారా తల్లుల ఖాతాలో ఈనెల 12 నుంచి 14వ లోపు ఎంత మంది పిల్లలు ఉంటే వారందరికీ 15000 చొప్పున ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు. అలాగే ఈ నెలలోనే పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధులను రైతులకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తామని కన్వీనర్ తెలియజేశారు. ఖరీఫ్ వచ్చేసిందని రైతులకు వేరుశనగ కాయలు పంపిణీ చేయలేదని వైసిపి నాయకులు గగ్గోలు పెట్టారని కానీ అనుకున్న సమయానికి రైతులకు విత్తన కాయలు అందజేస్తున్నట్లు కన్వీనర్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, నందీశప్ప, అశ్వతప్ప, లక్ష్మీ నరసప్ప, శ్రీదేవి, ం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీబిపై అవగాహన కార్యక్రమం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దేవరింటి పల్లి యందు వైద్యాధికారిణి కల్పనా రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం టీబి వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఈ వ్యాధి గాలి ద్వారా వాపించు నని వ్యాధి గ్రస్తుడు దగ్గిన తుమ్మినా వాటి తుంపర్లు పీల్చుకున్న వ్యక్తికి ఈ వ్యాధి సోకునని తెలిపారు. వారం రోజులు దగ్గు , సాయంత్రం పూట జ్వరం రావడం, ఆకలి మందగించడం ,బరువు తగ్గడం ,వంటి లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే గల్ల పరీక్ష చేయించుకోవాలని సూచించారు. గళ్ళ పరీక్ష లో నిర్ధారణ కాకపోతే ఎక్రే ద్వారా నిర్ధారణ చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో టిబి సూపర్వైజర్ అక్కయమ్మ, పిఎచ్ ఎన్ భారతి సూపర్వైజర్ సుధాకర్, ఎం. ఎల్ ఎచ్ పి.నస్రీన్, ఏ.ఎన్.ఎం సరస్వతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణ మందిరంలో ప్రత్యేక పూజలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని గీతా మందిరంలో బుధవారం శ్రీకృష్ణుని ప్రతిమకు ప్రత్యేక అలంకరణ గావించి మధ్య పౌర్ణమి పూజలు నిర్వహించారు. గీత సారాంశం ఉపదేశం, భజనలు, భక్తి పాటలు. నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధూప దీప నైవేద్యం సమర్పించి, విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధి చైర్మన్ దాదేం వెంకటశివారెడ్డి, బూచిపల్లి నరసింహారెడ్డి లతోపాటు పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ విత్తన వేరుశనగ పంపిణీ



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలం లోని తనకల్లు -1,2,3, బాల సముద్రం సచివాలయ పరిధి లోని రైతులకు సబ్సిడీ విత్తన వేరుశనగ కాయలు బుధ వారం పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొని సబ్సిడీ విత్తన వేరుశనగ కాయలు పంపిణీ చేపట్టారు. 40 శాతం సబ్సిడీ తో పంపిణీ చేయడం జరుగుతుందని మండలంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, వార్డు మెంబర్ తిరుపల్లి దామోదర, ప్రతాప రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చిన్నప్ప, డేగనివారి పల్లి శంకర్ నాయుడు, శ్రీనివాసులు, సోంపాలెం నాగభూషణం, వాల్మీకి అశోక్, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు .

## రైతులకు వేరుశనగ పంపిణీ



మడకశిర మేజర్ న్యూస్: ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండల పరిధిలోని మెలవాయి గ్రామపంచాయతీ రైతు సేవా కేంద్రం వద్ద తెదేపా మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో రైతు సేవ అధికారులు బుధవారం రైతులకు వేరుశనగ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, ప్రభుత్వం సబ్సిడీతో రైతులకు వేరుశనగ పంపిణీ కార్యక్రమం చేపట్టిందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు. లక్ష్మి నారాయణ, వెంకటసుబ్బారెడ్డి , అగ్రికల్చర్ అధికారులు, నాయకులు, డీలర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు, రైతులు పాల్గొన్నారు.

# గుట్టు చప్పుడు కాకుండా విద్యుత్ శాఖ ఉద్యోగుల రహస్య సమావేశం

## - మీడియాకు అనుమతి లేదంటూ ఆంక్షలు

## - కనీసం సెలవు కూడా పెట్టకుండా మీటింగ్ నిర్వహణపై సర్వత్రా విమర్శలు

## - వ్యక్తిగత దూషణలు ఆరోపణలతో రసాభాసగా సాగిన సమావేశం

**అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ :** నగరంలోని పాతూరు లో ఉన్న రాజుల వారి గుడి లో 1104 ఉద్యోగుల రహస్య సమావేశం గుట్టుచప్పుడు కాకుండా బుధవారం నిర్వహించారు. మీడియాకు ఇందులో కనీసం సమాచారం లేదని ఆంక్షలు విధిస్తూ సమావేశం నిర్వహించడం పై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ అంశానికి సంబంధించి అత్యంత ప్రణాళిక బద్ధంగా నిర్వహించిన ఈ సమావేశంలో వ్యక్తిగత ఆరోపణలు గొడవలతో సమావేశం మొత్తం రసా బసగా సాగింది. విద్యుత్ ఉద్యోగులు సమావేశానికి హాజరైన నేపథ్యంలో వారు ఉదయం తమ అటెండెన్స్ రిజిస్టర్ లో అటెండెన్స్ వేసుకొని అధ్యక్షగా సమావేశానికి హాజరయ్యారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు కనీసం లీవ్ కూడా తీసుకోకుండా ఇలా దొంగచాటుగా సమావేశం నిర్వహించడం పై తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



విద్యుత్ శాఖ పరిధిలో ఇలాంటి రహస్య సమావేశాల అనుమతి ఎవరు అందించారనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. విద్యుత్ శాఖకు సంబంధించి ఉన్నతాధికారుల దృష్టికి కనీస సమాచారం కూడా అందించకుండా రహస్యంగా గుట్టుచప్పుడు కాకుండా ఈ సమావేశం నిర్వహించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. వీటికి సంబంధించి వ్యక్తిగత దూషణలు ఆరోపణలతో సమావేశం ఆద్యాంతం కొనసాగింది. కనీసం మీడియాకు అనుమతి అందించకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి సంబంధించి జిల్లా కలెక్టర్ తగిన చొరవతో సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖకు సంబంధించిన ఇతర విద్యుత్ సంఘాల నాయకులే ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. 1104 విద్యుత్ ఉద్యోగుల యూనియన్ కు సంబంధించి నిబంధనలను సవరించారా అంటూ వారే ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు కూడా సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకుంటారా లేక గతంలో మాదిరిగానే మౌనం వహిస్తారా అనేది ప్రస్తుతం ప్రశ్నార్థకంగా మారింది. ఈ అంశానికి సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ప్రధానంగా ఈ విషయం చర్చనీయాంశమైంది. సంబంధిత ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారిని సస్పెండ్ చేయాలని ఇతర ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

# యువతకు ఉపాధి కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - మెగా జాబ్ మేళాకు విశేష స్పందన : ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్: యువత కు ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని కొర్రపాడు సమీపాన బాలికల గురుకుల పాఠశాలలో నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కు అధికారులుతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొన్నారు. కార్యక్రమం ప్రారంభించడానికి ముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి, నివాళులర్పించారు. ఆ తర్వాత గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మొక్కను నాటారు. అనంతరం నిరుద్యోగులను ఉద్దేశించి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , విద్యా, ఐ.టి. శాఖల మంత్రి వర్యులు నారా లోకేష్ కృషి తో రాష్ట్రానికి వివిధ రకాల కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు వస్తుండం చాలా సంతోషంగా ఉందన్నారు. యువతకు ఇప్పటికే రాష్ట్రంలో నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా దాదాపు



80 వేల వరకు ఉద్యోగాలు పొందారు. రానున్న రోజుల్లో ఇంకా వేల సంఖ్యలో ఉద్యోగాలు యువతకు లభిస్తాయని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో 20 లక్షల ఉద్యోగాలు యువత పొందేటట్లు చేయడమే లక్ష్యంగా నారా లోకేష్ కృషి చేస్తుండటం నిరుద్యోగులకు శుభవార్త అని పేర్కొన్నారు. రాళ్లరప్పలతో నిండి ఉన్న హైదరాబాదు నగరాన్ని ఈరోజు సైబరాబాద్ గా తీర్చిదిద్దిన ఘనత మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి దక్కుతుంది. అంబేద్కర్ విదేశీ విద్య లాంటి పథకాల ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు వారి జీవితాలలో అత్యున్నత స్థాయికి ఎదగడానికి దోహదపడిన ఘనత కూడా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి,తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని తెలిపారు.

అనంతరం వివిధ రకాల కంపెనీలు నిర్వహిస్తున్న జాబ్ మేళా ను స్వయంగా వెళ్లి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పరిశీలించారు. కొందరికి ఉపాధి నియామక పత్రాలను అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కంపెనీలు రాష్ట్రానికి రావటానికి భయపడి, చివరకు అమరరాజ లాంటి కంపెనీలు పక్క రాష్ట్రానికి వెళ్లడం జరిగింది తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిసిసి బ్యాంకు చైర్మన్ కేశవ రెడ్డి ,డి స్ డి ఓ ప్రతాప్ రెడ్డి ,టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్ప గారి రామలింగారెడ్డి ,టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు ,బుక్కరాయసముద్రం టీడీపీ మండల అధ్యక్షులు అశోక్, మాజీ జెడ్పిటిసి ఆలం వెంకట్ నర్సా నాయుడు ,ఎంపీపీ సునీత ,టిడిపి నాయకులు పసపుల శ్రీరామ్ రెడ్డి, ఆరు మండలాల కన్వీనర్లు కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# దుర్గం అభివృద్ధే మా ధ్యేయం - ఏడాది పాలనపై ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం చరిత్రలో కనివినీ ఎరుగని భారీ మెజార్టీతో గెలిపించి ప్రజలు నాకు కొండంత బలాన్ని ఇచ్చారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా దుర్గం అభివృద్ధే ధ్యేయంగా . రాయదుర్గాన్ని అభివృద్ధికి చిరునామాగా మారుస్తానని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. ఏడాది పాలన పూర్తి అయిన సందర్భంగా పట్టణంలోని తన స్వగృహంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నో అవరోధాలను దాటుకుంటూ తొలి ఏడాది అభివృద్ధిని పట్టాలెక్కించామని తెలిపారు. ఇంకా నాలుగేళ్లలో ఖచ్చితంగా లక్ష్యాన్ని చేరుకుంటామని భరోసా ఇచ్చారు. గత ప్రభుత్వంలో ఆగిపోయిన అభివృద్ధిని పునః ప్రారంభించినట్లు తెలిపారు. రైతులకు సాగు, తాగు నీరు అందించే ప్రాజెక్టుల మరమ్మత్తులు, కొత్త నిర్మాణాలకు శ్రీకారం చుడుతున్నామని, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ అన్నిరకాలుగా అండగా నిలుస్తున్నామన్నారు. అలాగే అద్వాన్నంగా మారిన రహదారుల నిర్మాణాలకు రూ.25 కోట్ల నిధులు మంజూరుతో పాటు రూ.16 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్లు నిర్మించామన్నారు. దుర్గం ప్రజల అవసరాల పై ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అనుమతులు సాధించి, అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాల్లో చదువుకుంటున్న పేదపిల్లల భోజనం కోసం సన్నబియ్యం సరాఫరా చేసి, నాణ్యమైన భోజనం అందించడానికి చర్యలు తీసుకున్న మంత్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.



## మహిళలను అగౌరపరచిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

అమరావతి ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించడంతో పాటు వైకాపా పాలనలో అరాచకాలను, అకృత్యాలను ఎదుర్కొన్న మహిళలపై సభ్యసమాజం చెప్పుకోలేని విధంగా, కించపరుస్తూ సాక్షి డిబేట్ లో జర్నలిస్ట్ మరియు అనలిస్ట్ మాట్లాడిన మాటలను ఆయన తీవ్రంగా ఖండించారు. మహిళలను నీచంగా మాట్లాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు



## సీఎంఆర్ఎఫ్ ద్వారా పేద ప్రజలకు వైద్య భరోసా

### - మంత్రి సత్యకుమార్ యాదవ్

ధర్మవరం మేజర్ న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయక త్వంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బుధవారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో 9 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 6,43,618/- విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రథమం అనే దృక్పథంతో ముఖ్యమంత్రి అనేక ఆరోగ్య సేవా పథకాలను చేపట్టి రాష్ట్ర ప్రజల జీవితాల్లో పాజిటివ్ మార్పులు తీసుకొస్తున్నారు. . తమ ఆరోగ్య సమస్యల సమయంలో ప్రభుత్వం ఆదుకోవడం ఎంతో ఊరట కలిగించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, బత్తలపల్లి మండల అధ్యక్షులు భాస్కర్, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ జగదీష్, బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, గిరిరాజు నగేష్, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల తరగతి గది నిర్మాణానికి విరాళం



పామిడి, మేజర్ న్యూస్: పట్టణంలోని సరస్వతీ విద్యా మందిరం నిట్టూరు నిలయం పాఠశాలలో నూతన తరగతి గదుల నిర్మాణానికి డాక్టర్ బెక్కెం రామిరెడ్డి, బెక్కెం విజయమ్మ దంపతులు రూ. ఒక లక్ష విరాళం అందజేసినట్లు పాఠశాల కమిటీ తెలిపారు. అమెరికాలో ఉన్న స్థానిక డాక్టర్ బెక్కెం రామిరెడ్డి ఆన్లైన్ ద్వారా ఆ నగదును పాఠశాల కమిటీకి అందజేశారు. విషయం తెలుసుకొని విరాళం అందజేయ దంపై పాఠశాల కమిటీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## కొత్తగా ముగ్గురు పంచాయతీ సెక్రటరీలు పదవీ బాధ్యతలు

అగళి మేజర్ న్యూస్: అగళి మండలానికి కొత్తగా ముగ్గురు పంచాయతీ సెక్రెటరీలు బుధవారం పదవి బాధ్యతలు స్వీకరించినట్లు పరిపాలన అధికారి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఇరిగేపల్లి పంచాయతీ సెక్రెటరీగా మహేష్,,హెచ్ డి హళ్లి పంచాయతీ సెక్రెటరీగా జీవన్, రాగే లింగనహల్లి పంచాయతీ సెక్రెటరీగా రాజు నాయక్ లు గ్రేడ్ 5 పంచాయతీ సెక్రెటరీగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. రాజు నాయక్ సోమందేపల్లి మండలం నుంచి, మహేష్, జీవన్ లు అమరాపురం మండలం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు ఆయన తెలిపారు.

## ఏరువాక పౌర్ణమి సందర్భంగా లలిత సహస్రనామం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం హెచ్ ఎల్ సి కాలనీలోని కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో ఏరువాక పౌర్ణమిని పురస్కరించుకొని బుధవారం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లలిత సహస్రనామం అనంతరం మహా మంగళహారతి ఇచ్చిన తర్వాత ఆలయ కమిటీ సభ్యులు విజయకుమార్ భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజకవర్గం లోని ఐదు మండలాల్లోని పలు గ్రామాల్లో బుధవారం ఏరువాక పౌర్ణమి ని రైతులు ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగానే రాయదుర్గం మండలంలోని టి.వీరాపురం, కొండాపురం, జుంజురాంపల్లి, రేకులకుంట, మలకాపురం, వడ్రహొన్నూరు తదితర గ్రామాల్లో రైతులు తమ తమ ఎద్దులను శుభ్రంగా కడిగి, కొమ్ములకు రంగులు పూసి , పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా రైతు కుటుంబాలు తమ ఇళ్లలో తీపివంటకాలతో పండుగ చేసుకున్నారు. ఏరువాక పౌర్ణమి (కారుపున్నమి) సందర్భంగా సాయంత్రం ఎద్దుల పరుగుపందెం నిర్వహించారు. టి.వీరాపురం గ్రామంలో నిర్వహించిన పరుగు పోటీల్లో పులకుంట చిత్తయ్యకు చెందిన ఎద్దులు గెలుపొందాయి. గెలుపొందిన ఎద్దులను రాత్రి గ్రామంలో మేళతాళాలతో ఘనంగా ఊరేగించి, సంబరాలు జరుపుకున్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నర్సరీ విద్యను అందించాలి



శింగనమల,మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా వున్న నిరుపేద కుటుంబాల చిన్నారులకు ప్రభుత్వ పాఠశాలలోనే నర్సరీ, ఎల్ కేజీ,యూకేజీ తరగతులు కూడా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి బిజెపి నాయకులు రాగేనీ రామాంజి యాదవ్ విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలిపని చేసుకుని జీవించే కుటుంబాలు ఎక్కువగా వున్నాయని తెలిపారు. పేద కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పాఠశాలలోనే నర్సరీ,ఎల్ కేజీ,యూకేజీ తరగతులను కూడా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

## వాల్మీకి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జి. జయచంద్ర నియామకం



చిలమత్తూరు,మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండలానికి చెందిన జి. జయచంద్ర వాల్మీకి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు నియామక పత్రం జారీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. వాల్మీకి సంఘం ఫల్లోపేద్దానికి వాల్మీకులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరిస్తానని జయచంద్ర తెలిపారు. అలాగే వాల్మీకులను ఎస్టి జాబితా లోకి చేర్చడం, విద్యా, వైద్యం, ఉపాధి, రాజకీయ, ఆర్థిక, సామాజిక, సాంస్క తిక రంగాలలో రాణిం చడానికి నిరంతరం శ్రమిస్తానని ఆయన తెలియజేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభ పురస్కారాల జాబితాలో.. అగ్రగామిగా అనంతపురం జోన్ శ్రీ చైతన్య విద్యార్థులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రతిభా పురస్కారాల అవార్డులు లో అనంతపురం జోన్ శ్రీ చైతన్య విద్యార్థులు అత్యధికంగా 23 మంది ఎంపికయ్యారని శ్రీ చైతన్య విద్యా సంస్థల అనంతపురం జోన్ ఏజీఎం సుబ్బారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక క్రమ భవాని సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో మాట్లాడుతూ.. పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అద్భుత విజయం సాధించినటువంటి శ్రీ చైతన్య విద్యార్థు లలో అనంతపురం పట్టణానికి చెందినటువంటి ఏటిపి-3 బ్రాంచ్ నుండి ఇద్దరు, ఏటీపీ 5 బ్రాంచ్ నుండి ముగ్గురు, ఏటీపీ -6 బ్రాంచ్ నుండి ఒక్కరికి, తాడిపత్రి బ్రాంచ్ నుండి ఇద్దరు, కళ్యాణదుర్గం బ్రాంచ్ నుండి ఐదుగురు, గుంతకల్ మూడు బ్రాంచ్ల నుండి పదిమంది మొత్తంగా 23 మంది విద్యార్థులు ప్రతిభా పురస్కారాలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా పురస్కారాలు అందుకున్నటువంటి విద్యార్థులను ప్రత్యేకంగా పుష్పగుచ్చాలతో అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠ్య ప్రణాళికలో ఉన్నటువంటి అంశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేసి తగిన శిక్షణ ఇవ్వడం వలనే పదవ తరగతి పరీక్ష ఫలితాలతో పాటు ఈ అద్భుత విజయం సాధ్యమైనదని తెలియజేశారు. ఇంతటి గొప్ప విజయానికి కారణమైనటువంటి తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం తల్లిదండ్రులు మాట్లాడుతూ శ్రీ చైతన్య వంటి గొప్ప పాఠశాలలో మా విద్యార్థులని చేర్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయగలిగామని అన్నారు. అంతేకాకుండా పిల్లల ఘనవిజయానికి కారకులైనటువంటి శ్రీ చైతన్య యాజమాన్యమును ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ శ్రీ చైతన్య పాఠశాల తయారు చేసినటువంటి పాఠ్యప్రణాళికలను, అత్యుత్తమమైనటువంటి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు బోధించడం వలన మేము ఇంతటి ఘన విజయం సాధించగలిగామని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ విశ్వనాథ్, సమీనా ఖాన్, తబస్సుమ్, వెంకటేష్, నరేష్, పర్వీన్ భాను, నేత్రావతి, శాంత, రాధిక, ఫిలిప్, వీరేష్, పురుషోత్తం, నారాయణ స్వామి, మధు, మోహన్ రెడ్డి, శ్రీనివాస్, కోఆర్డినేటర్లు రాధాకృష్ణ, తిరుమలేష్, నాగభూషణం, ఇర్షాద్ మరియు అనంతపురం జోనుకు చెందినటు వంటి డీన్లు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేదలకు కరెంటు మీటర్లు ఇవ్వాలి : సిపిఎం



అనంతపురం టౌన్, మేజర్ న్యూస్ : పేదలు నివసిస్తున్న కాలనీలోని ప్రజలు కరెంటు మీటర్ల కోసం సంవత్సరం క్రితం బ్యాంకులో డబ్బులు కట్టి డి డీ లు ఇచ్చిన కరెంటు మీటర్లు ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ బుధవారం సిపిఎం పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో విద్యుత్ సూపరింటెంట్ ఇంజనీర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వి .రామిరెడ్డి మాట్లాడుతూ.. పేదల నివసిస్తున్న కాలనీల పట్ల విద్యుత్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని , రెవిన్యూ అధికారులతో ఏ ఇబ్బందులు లేకపోయినా విద్యుత్ అధికారులు విద్యుత్ మీటర్లు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గతంలో ఇదే ఆఫీసు దగ్గర సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు కరెంటు ఇవ్వాలని ధర్నా చేయగా అప్పుడున్న ఆఫీసరు మీరు డీడీలు కట్టండి కరెంటు మీటర్లు ఇస్తామని చెప్పారు. ఆ ప్రకారం పేదలు రెండు వేల రూపాయలను డి డీ రూపంలో కట్టి సంవత్సరం అవుతున్న డి 6 అధికారి మీటర్లు ఇవ్వడం లేదని తెలిపారు. దీనికి ప్రధాన కారణం ఆ ప్రభుత్వ భూమిని కొందరు తమదని డి 6 గాకి చెప్పారని చెప్పి పేదలకు అన్యాయం చేస్తున్నాడని విమర్శించారు. ఎస్ ఇ ,ఇ ఇ ,డి ఇ గ కరెంటు మీటర్లు ఇవ్వాలని చెప్పిన %౦% 6 ఏఈ మాత్రం మీటర్లు ఇవ్వడం లేదని తెలిపారు. కావున ఈరోజు విద్యుత్ ప్రధాన కార్యాలయం ముట్టడి చేస్తే తప్ప సమస్య పరిష్కారం కావడం లేదని ఈ విధంగా చేయడానికి కారణమైన అధికారి పైన శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో కట్టిన డీడీలు ఇప్పుడు పనికి రావు అని చెప్పడం మంచిది కాదని తెలిపారు. పేదల ఎన్నో రోజులు కష్టపడితే తప్ప అంత డబ్బును కట్టలేరని కావున అధికారులు మానవతా దృక్పథంతో ఆలోచించి ఆ డీడీలు తోనే కరెంటు మీటర్లు ఇవ్వాలని కోరారు నాయకులు చేసిన ప్రతిపాదనలకు ఈ ఈ రమేష్ డి ఈ శ్రీనివాసులు స్పందించి పేదలు కట్టిన డీడీలు చెందే విధంగా చేస్తామని అదేవిధంగా మీటర్ల ను వెంటనే ఇస్తామని చెప్పడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు ప్రకాష్, మసూద్, ఇర్ఫాన్ మల్లు స్వరాజ్యం కాలనీ శాఖ కార్యదర్శి హాజీ వలీ ,శంషాద్, మోహన్ లాలెమ్మ, నాగరాజు, సునీత సీతారాం ఏచూరి కాలనీ పార్టీ నాయకులు శంకర్, మనీ ,ఇస్రాయిల్,అలీ,వలీ, సోమశేఖర్, లక్ష్మీదేవి, కుమారి, హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై వేరుశనగ విత్తన పంపిణీ

పరిగి మేజర్ న్యూస్: మండలంలోని పెద్దిరెడ్డిపల్లి గ్రామ0లో రైతు సేవా కేంద్రం నందు ఖరీఫ్ 2025 వేరుశనగ విత్తన పంపిణీ బుధవారం టిడిపి యువత జిల్లా కార్యదర్శి డివన్ ప్రవీణ్ రెడ్డి ఎక్స్ ఎంపిటిసి సోమప్ప మండల నాయకులు, ప్రజాప్రతినిధులు చేతుల మీదుగా విత్తన పంపిణీ ప్రారంభించారు.ఇప్పటి వరకు పరిగి మండల వ్యాప్తంగా 732 మంది రైతులకు గాను 378 క్వింటాళ్ల విత్తనం రిజిస్ట్రేషన్ చేయడం జరిగినది. అలాగే రైతులందరికీ వేరుశనగ పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి శ్రీమతి విజయభారతి తెలియజేశారు . ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యమైన వేరుశనగ విత్తనాలు సకాలంలో రైతులకు పంపిణీ చేయాలని ప్రభుత్వం భావిస్తుందని రైతులకు మరోసారి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పరిగి ఆదిశేష రెడ్డి హార్టికల్చర్ అసిస్టెంట్ అనిల్ కుమార్,గ్రామ రైతులు పాల్గొన్నారు .



## మట్కా బీటర్లు 12 మంది అరెస్ట్

### - రూ.3,05,000 నగదు, 4 సెల్ ఫోన్లు,45 మట్కా చీటీలు స్వాధీనం

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడి పత్రి పట్టణంలో 12 మంది మట్కా బీటర్లను బుధవారం పట్టణ పోలీసులు అరెస్ట్ చేసినట్లు తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ.. పట్టణ సిఐ సాయి ప్రసాద్, ఎస్సై గౌస్, తన సిబ్బంది తో కలిసి విజయనగర్ కాలనీ, పప్పూర్ రోడ్, గాంధీ కట్ట, హరిజనవాడ, శివాలయం వీధి మరియు పట్టణంలోని పలుచోట్ల మట్కా నిర్వహణ స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు తెలిపారు.దాడుల్లో భాగంగా 12 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.3,05,000 నగదు, 45 మట్కా చీటీలు, బాల్ పెన్నులు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఏఎస్పి తెలిపారు.



## కూటమి ప్రభుత్వంతోనే రైతుల అభివృద్ధి సాధ్యం..



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం గుమ్మేపల్లి,కల్లుమడి గ్రామాలలో ప్రభుత్వం రైతులకు అందిస్తున్న విత్తన వేరుశెనగ పంపిణీ కార్యక్రమంలో అనంతపురం జిల్లా టిడిపి అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి పాల్గొన్నారు.విత్తన వేరుశనగ కాయలను గుమ్మేపల్లి సర్పంచ్ దేగల లలితమ్మ,కల్లుమడి సర్పంచ్ పకీరమ్మ,ఎంపీటీసీ నల్లప్ప చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా దేగల కృష్ణమూర్తి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంతోనే రైతుల అభివృద్ధి సాధ్యం అవుతుందని తెలియజేశారు.కూటమి ప్రభుత్వం ఖరీఫ్ సీజన్లో వేరుశనగ సాగుచేసుకునే రైతులకు సకాలంలో విత్తన వేరుశనగ అందించడం సంతోషకరమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు లీలావతి, నాగరాజు,ఆర్బీకే సిబ్బంది నవీన్, విజయలక్ష్మి, ఓబిరెడ్డి, ఆయకట్టు వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, టిడిపి నాయకులు చిట్టి ,వెంకటరమణ, బాలిరెడ్డి, మల్లికార్జున, శ్రీనివాసులు, గణేష్, గోవర్ధన్ రెడ్డి, డీలర్ కంబగిరి గవ్వల మల్లికార్జున, శేఖర్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## బాలికలపై అత్యాచారానికి పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురము జిల్లాలో దళిత, గిరిజన మైనర్ బాలికలపై సాముహిక అత్యాచారం, హత్యలకు పాల్పడిన నిందితులను కఠినంగా శిక్షించాలని రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్ అధ్యక్షత రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హెచ్ఆర్ఎఫ్ నాయకులు చంద్రశేఖర్ , మాజీ మంత్రి వైయస్సార్‌సిపి నాయకులు శ్కైలజనాథ్, సీపీఐఎంఎల్ (న్యూ డెమొక్రసీ) నాయకులు ఇండ్ల ప్రభాకర్ మాట్లాడుతూ అనంతపురం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వారం రోజుల్లో అమ్మాయిలపై అఘాయిత్యాలు జరిగినా .. ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రామగిరి మండలంలో 14 ఏళ్ల మైనర్ బాలికను 17 మంది నిందితులు అత్యాచారం చేసిన సంఘటన జిల్లా మొత్తాన్ని తీవ్రమైన కలవర పాటకు గురి చేసిందన్నారు. జిల్లా కేంద్రానికి చెందిన ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతున్న తన్మయి అనే యువతి కూడా ప్రేమ పేరుతో మోసగించబడి, అత్యాచారానికి గురై పాశవికంగా హత్య చేయబడిందన్నారు. బాలిక కనిపించలేదని తల్లిదండ్రులు మొదటి పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా కూడా పోలీసుల నిర్లక్ష్యం కారణంగా ఒక నిండు ప్రాణం బల్కెందన్నారు. పోలీసులు సకాలంలో స్పందించి ఉంటే బాలిక ప్రాణాలు నిలిచేవన్నారు. బాధిత కుటుంబాలకు అండగా పోరాడుతామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వామపక్ష అనుబంధ ప్రజా, విద్యార్థి,యువజన సంఘాలు, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వేరుశనగ కాయలు పంపిణీ...



కూడేరు మేజర్ న్యూస్: కూడేరు మండల కేంద్రం సమీపంలోని చోళ సముద్రం గ్రామపంచాయతీ రైతు సేవా కేంద్రం నందు, మంత్రి పయ్యావుల కేశవ్, పయ్యావుల శ్రీనివాసులు ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ సర్పంచ్ వడ్డేరమాదేవి ఆధ్వర్యంలో వేరుశనగ విత్తన కాయలను బుధవారం రైతులకు పంపిణీ చేపట్టారు,ప్రభుత్వం రైతులకు సరైన కార్తీసమయంలోపంపిణి చేయడం హర్షించదగ్గ విషయమని ఆమె అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్డీఏ కూటిమి ప్రభుత్వం ప్రియతమ ముఖ్యమంత్రిసీఎం చంద్రబాబు కు మంత్రి పయ్యావుల కేశవ్ కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలుతెలియజేశారు.

ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది రైతులు రైతు సేవ కేంద్ర సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు వడ్డే రాజు, జెన్నేతిప్పయ్య, ముత్యాలప్ప, పాండు, బోయ విష్ణు, చంద్రబాబు నాయుడు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పంపిణీకి సిద్ధం



నల్లమాడ, మేజర్ న్యూస్ :వేసవి లో సెలవుల అనంతరం పాఠశాల లు తిరిగి ప్రారంభం రోజున విద్యార్థుల కు సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను అందించేందుకు అన్ని చర్యలను చేపట్టినట్లు ఎంఈఓ టు సురేష్ బాబు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా విద్యను అందించేందుకు ప్రభుత్వం సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేయడానికి అన్ని పాఠశాలలకు నేడు బుధవారం రెండవ మండల విద్యాశాఖ అధికారి సురేష్ బాబు ఎం ఆర్ సి కార్యాలయ సిబ్బంది ఆధ్వర్యంలో ఆయా పాఠశాలలకు పంపిణీ చేయడం జరిగింది. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తీసుకెళ్తున్నట్లు ఎంఈఓ-2 సురేష్ బాబు తెలిపారు. మండల వ్యాప్తంగా 56 పాఠశాలలు ఉన్నా యని ఇందులో విద్యనభ్యసించే 3173 మంది విద్యార్థులకు ప్రభుత్వం టెక్ట్స్ బుక్స్, నోటు పుస్తకాలు, యూనిఫామ్, డిక్షనరీ, షూస్ బూట్లు తదితర వాటిని ప్రతి విద్యార్థి కి అందించి నట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలోనే అన్ని సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే తమ పిల్లలను తల్లిదండ్రులు చేర్పించాలని ఎంఈఓ కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఆర్ సి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల సహకారంతోనే మలేరియా నియంత్రణ

రాయదుర్గం, మేజర్ న్యూస్: మలేరియా ప్రాణాంతకమైన వ్యాధి అయినా, సరైన అవగాహన మరియు నివారణ చర్యలతో పూర్తిగా నియంత్రించవచ్చని , ఇందుకోసం ప్రజల సహకారం చాలా అవసరమని మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్రప్రసాద్ అన్నారు. మలేరియా వ్యతిరేక మహోత్సవాల్లో భాగంగా రాయదుర్గం పట్టణంలోని 7, 9, 10 సచివాలయాల పరిధిలో బుధవారం అవగాహన ర్యాలీ మరియు దోమల నివారణ చర్యల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ నుండి సెప్టెంబర్ వరకు మలేరియా ఎక్కువగా వ్యాపించే కాలమని ,ఈ సమయంలో ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు .నీరు నిల్వ ఉండకుండా చూడాలనీ, బకెట్లు, పాత టైర్లు, టింబర్లు, ట్యాంకులు వంటి వాటికి మూత పెట్టాలన్నారు.వారానికి ఒకసారి నీటి నిల్వలను శుభ్రపరచాలని,ఇంటి లోపల, బయట ఎటువంటి నీటి నిల్వ లేకుండా జాగ్రత్తపడాలన్నారు. జ్వరం ,చలి, తల నొప్పి, శరీర




నొప్పులు, వాంతులు, బలహీనత, రక్తహీనత మొదలగు లక్షణాలు మలేరియా లో ఉంటాయని, జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకుని డాక్టర్ల సలహాలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు ఎర్రిస్వామి, సూర్య నారాయణ , హెల్త్ సెక్రటరీలు సరోజమ్మ, ప్రమీల ,విజయ లక్ష్మీ, సుజాత, ఆశా కార్యకర్త శ్రీ లత పాల్గొన్నారు

## దరఖాస్తులకు ఆహ్వానం

### - ప్రిన్సిపల్ రామరాజు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : నూతన విద్యా సంవత్సరంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశా లలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందని, ఆసక్తి గల విద్యార్థులు తమ దరఖాస్తులు అందజేయాలని కళాశాల ప్రిన్సిపల్ రామరాజు తెలిపారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సీఈసీ, హెచ్ ఇ సి గ్రూపులు తెలుగు ఆంగ్ల మాధ్యంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తిగల విద్యార్థులు తమ విద్యార్హత పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా పాఠ్య పుస్తకాలు , నోటు పుస్తకాలు, అందివ్వడం జరుగుతుందని, అలాగే విద్యా ర్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. గత పరీక్షలలో మొదటి సంవత్సరం 88, శాతం, రెండవ సంవత్సరం 97 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఆయన తెలిపారు.

## ప్రభుత్వ హాస్టల్లో మలేరియా దోమల నివారణ కోసం పిచికారి..

కూడేరు మేజర్ న్యూస్: స్థానిక మండల కేంద్రంలోని కూడేరు యందు కేజీబీవీ రెసిడెన్సియల్ స్కూల్, గర్నమెంట్ యస్ సి బాయ్స్ హాస్టల్, బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్ నందు మలేరి యా దోమల మందు బుధవారం మాలతీయన్ పిచికారి చేయడం జరిగినది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడేరు వైద్యధికారి అదేశాలు మేరకు మలేరియా మందులు పిచికారి చేయడమైనది. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్,మద్దయ్య, సూపర్వైజర్స్ నూరబాషా, శ్రీధరమూర్తి, రవీంద్ర హెల్త్ అసిస్టెంట్స్ శివప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.



## ఉపాధిహామి సిబ్బందితో ఎంపీడీఓ ప్రత్యేక సమావేశం

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఉపాధిహామి సిబ్బంది మరియు టెక్నికల్ ,ఫీల్డ్ అసిస్టెంట్లతో ఇంఛార్జ్ ఏపీఓ దామోదర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించినట్లు ఎంపీడీఓ భాస్కర్ తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 19 పంచాయితీలలోను ఉపాధి హామీ సిబ్బంది అడిగిన ఉపాధి హామీ కూలీలందరికీ పనులు కల్పించాలని ఎంపీడీఓ భాస్కర్ తెలియజేశారు. మండల వ్యాప్తంగా పనిచేస్తున్న ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు అందరికీ ప్రత్యేకమైన గుర్తింపు కార్డులను పంపిణీ చేసినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధిహామి సిబ్బంది, టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## నేడు ఉచిత తులసి మొక్కల పంపిణీ



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ప్రతి ఇంట ఉచిత తులసి మొక్కల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రెండవ విడతలో 511 తులసి మొక్కలను పంపిణీ చేయనున్నట్టు శ్రీనివాస్ నగర్ సీతారామాంజనేయ స్వామి దేవాలయం ఆలయ ధర్మకర్త ఆళ్లగడ్డ రాము తెలిపారు. గురువారం ఉదయం 10:30 గంటలకు దాత హనుమంతరావు సహకారంతో శ్రీవారి సేవకుల సమక్షంలో భక్తులందరికీ ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. మొక్కలు కావాలనుకున్నవారు శ్రీనివాస్ నగర్ సీతారామాంజనేయ స్వామి దేవాలయం (9849413713) సంప్రదించాలని కోరారు.

## బాలుడి అనుమానాస్పద మృతిపై శవ పరీక్షలు



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ముత్యాల వాండ్లపల్లి కి చెందిన బాలుడు నిశాంత్ (3) అనుమానాస్పద మృతిపై బుధవారం అధికారులు శవ పరీక్షలు నిర్వహించారు. మృతుడి తల్లి సంధ్యారాణి ఫిర్యాదు మేరకు తన కుమారుడు గత మంగళవారం (నెల 3న) అంగన్వాడి కేంద్రం సమీపంలోని నీటి సంప్ లో అనుమానాస్పద రీతిలో మృతి చెందాడన్నారు. అంగన్వాడీ సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని ఫిర్యాదు మేరకు ఎస్ఐ గోపి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శవ పరీక్షల అనంతరం వైద్యుల నివేదిక ఆధారంగా బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో డీటీ మల్లికార్జునరావు, పోలీస్ సిబ్బంది వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ విజ్ఞాన అభివృద్ధికి నిరంతర కృషి అవసరం

### - జెవివి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: శాస్త్రీయ విజ్ఞానంతో కూడిన సమాజ అభివృద్ధి కోసం నిరంతర కృషి అవసరమని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మురళీధర్ అన్నారు.జెవివి నగర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గడిచిన 30 సంవత్సరాలగా ప్రజల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు జెవివి కృషి చేస్తుందని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో ఆశాస్త్రీయ భావాలను ప్రజలపై రుద్దేందుకు పెద్ద ఎత్తున కృషి జరుగుతుందని, వాటిని ఎదుర్కొని ప్రజలను శాస్త్రీయ భావాలవైపు నడిపించినప్పుడే సమాజంలో నిజమైన విజ్ఞాన అభివృద్ధి జరుగుతుందని ఆయన తెలియజేశారు. నగరంలోని కేకే నర్సింగ్ హెూమ్,నవభారత్ హై స్కూల్, విశ్వభారత హై స్కూల్,సివిఆర్ హై స్కూల్,ప్రశాంతి విద్యానికేతన్ హై స్కూళ్లలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించినట్టు నగర అధ్యక్షుడు రామిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపాలు,లక్ష్మీనారాయణ, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.



## వర్షాన్ని ఆస్వాదించిన రాప్తాడు ఎమ్మెల్యే

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నిత్యం రాజకీయాలు, ప్రభుత్వ కార్యక్రమాలతో బిజీబిజీగా కనిపించే రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత బుధవారం సాయంత్రం వర్షాన్ని ఆస్వాదిస్తూ కాసేపు సరదాగా గడిపారు. విజయవాడలో రేపు జరగనున్న ఏడాది పాలనకు సంబంధించిన వేడుకల్లో పాల్గొనేందుకు బయలుదేరారు. అనంతపురం రైల్వే స్టేషన్ కు రాగానే వర్షం పలుకరించింది. చల్లటి సాయంత్రం వేళ వర్షం కురుస్తుండటంతో వెంటనే కారు దిగి... గొడుగు పట్టుకుని ప్లాట్ ఫామ్ పై నడుస్తూ ఆ వాతావరణం ఆస్వాదించారు. రైలు కదిలే వరకు ఆమె ప్లాట్ ఫామ్ మీద వర్షాన్ని చూస్తూ ఎంతో సంతోషంగా కనిపించారు. సహజంగా ఎప్పుడు ఇలా వర్షాన్ని ఆస్వాదించే అవకాశం రాదని... వేసవికాలం తర్వాత తొలకరి పలుకరిస్తున్న నేపథ్యంలో అనుకోకుండా ఇలా వర్షం రావడం... ఆ వర్షంలో గడపటం చాలా ఆహ్లాదాన్నిచ్చిందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## నరుల సేవయే నారాయణ సేవ

### ...యదుగిరి యతిరాజ నారాయణ జీయర్ స్వామి



అనంతపురం,మేజర్ న్యూస్ : ప్రతి ప్రాణిలో దేవుని దర్శించడం హిందూధర్మం యొక్క గొప్పతనం అని అటువంటి హిందూ ధర్మాన్ని, సనాతన ధర్మాన్ని పాటిస్తూ ముందుకు వెళ్తున్న విజయ సాయి కుమార్ ను లియదుగిరి యతిరాజ శ్రీమాన్ నారాయణ జీయర్ స్వామి అభినందనీయం అని అన్నారు. బెంగళూరు లోని మల్లేశ్వరం రోడ్ లో ఉన్న ఎదుగురి ఎతిరాజు పీఠం లో స్వామివారిని సాయి ట్రస్ట్ బృందం కలిసి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ సందర్భంగా గత సంవత్సరం సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక షష్టిపూర్తి కార్యక్రమానికి భారత్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లభించి అందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాన్ని స్వామివారి చేతుల మీదుగా ఆశీర్వచనం తీసుకుని అందుకున్నారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ సొంత తల్లిదండ్రులని మర్చిపోతున్న ఈ రోజుల్లో ఎంతోమంది వృద్ధులకు సేవలందిస్తూ ముఖ్యంగా ప్రతి సంవత్సరం చర్మాంకంలో ఉన్న వారికి ఒక తీపి జ్ఞాపకాన్ని ఆనందాన్ని మిగిలించాలని సద్దేశంతో గత ఐదు సంవత్సరాలుగా షష్టిపూర్తి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సాయి ట్రస్టును అభినందించి ఆశీర్వదించి పూర్ణఫలాన్ని మంత్రాక్షలను ప్రత్యేకంగా అందించి , ఎవరెన్ని అడ్డంకులు కలిగించిన మీరు ప్రస్తుతం ప్రయాణిస్తున్న ధర్మ మార్గంలోని ప్రయాణిస్తూ సేవలు కొనసాగించాలని అందుకు కావాల్సిన శక్తి మీకు లభిస్తుందని ఆశీర్వదించారు.

అంతేకాకుండా జెస్టా మాసం పురస్కరించుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 14 తేదీన జరగనున్న జనార్ధనానికి జేస్టాఅభిషేకం కు సంబంధించిన కరపత్రాన్ని కూడా స్వామివారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ సభ్యులు సునీల్ , వైకుంఠ క్షేత్రం శ్రేయాస్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన

కదిరి, మేజర్ న్యూస్ : ప్రధానమంత్రి టి.బి ముద్ద భారత్ అభి యాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని సబ్ జైలు నందు క్షయ వ్యాధి పై ఖైదీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిపిఎం నాగేంద్ర మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం వస్తున్న వారు దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నందు గల పరీక్షలు చేయించుకోవాలని, వ్యాధి నిర్ధారణ అయితే అయితే వారికి ఆరు నెలల కాలం మందులు వాడితే క్షయ వ్యాధి నయమవుతుందని తెలిపారు. మందులు నిర్లక్ష్యంగా వాడితే వారికి క్షయ వ్యాధి ముదిరి మొండి క్షయ వ్యాధిగా మారుతుందని, అప్పుడు మందులు 9 నెలల నుండి 18 నెలల వరకు వాడాల్సి వస్తుంది. సూపర్వైజర్ శ్రీనివాసులు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రి నందు నల్ల పరీక్షలు ఉచితంగా చేస్తూ మందులు ఉచితంగా అందజేస్తూ పేషెంట్లకు పౌష్టిక ఆహారం కొరకు నెల నెల 1000 రూపా యలు అందజేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమం ముందస్తుగా టీబి నిర్ధారణ చేయడానికి నిర్వహిస్తానని ఈ అవకాశం మీతో పాటు మిగతా వారికి అందరికీ తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జైలరు ఉమామహేశ్వర నాయుడు, జైలు సిబ్బంది సూపర్వైజర్ విజయ్ కుమార్, పద్మావతి, ఏఎన్ఎం సౌజన్య, ఆశా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## పొగాకుతో దుష్పరిణామాలపై అవగాహన ర్యాలీ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : పొగాకు వ్యతిరేక మాసోత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది, విద్యాశాఖ అధికారులు, పోలీసుల ఆధ్వర్యంలో పొగాకు వినియోగం వలన సంభవించే దుష్పరిణామాలు, పొగాకు ఉత్పత్తులు నిషేధం పైన అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల వరకు ర్యాలీ నిర్వహించారు. పొగాకు ఉత్పత్తి వినియోగం వలన తాత్కాలిక ఉపశమనం, ఆనందం లభించిన పొగాకు ఉత్పత్తులలో వినియోగించే నికోటిన్ కారణంగా తీవ్ర అనారోగ్యానికి గురి కావాల్సి వస్తుంది. తద్వారా సంభవించే దుష్పరిణామాల గురించి వైద్యాధికారి డాక్టర్ రాజేంద్ర ఈ సందర్భంగా వివరించారు. సత్యసాయి జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు చుట్టు ప్రక్కల పొగాకు ఉత్పత్తుల విక్రయాలను ప్రభుత్వం నిషేధించిందని, ప్రభుత్వ కార్యాలయాల చుట్టుప్రక్కల, విద్యాసంస్థలకు నూరు గజాల లోపు పొగాకు ఉత్పత్తులను విక్రయించిన, 18 సంవత్సరాల లోపు చిన్నారులకు పొగాకు ఉత్పత్తులను విక్రయించిన జరిమానా విధించడం జరుగుతుందని ఏఎస్ఐ నాగభూషణం తెలిపారు. అలాగే పొగాకు




ఉత్పత్తుల చట్టం సిఓపిటిఏ యాక్ట్ 2003 ప్రకారం బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేసిన జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల సమీపాన పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్న దుకాణదారులకు, బహిరంగంగా పొగ తాగుతున్న వారికి జరిమానాలు విధించారు. ప్రజా ఆరోగ్య రీత్యా బహిరంగ ప్రదేశాలలో పొగ తాగిన, ప్రభుత్వ నిషేధిత పొగాకు ఉత్పత్తులను విక్రయించిన చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు రమణప్ప, వేమ నారాయణ, పోలీసు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి నిధులు విడుదల చేయాలి

### – ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** రాయలసీమలో పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణానికి నిధులు కేటాయించి.... పనులు పూర్తి చేయాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ఈశ్వరయ్య కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రూ 82 వేల కోట్లతో గోదావరి– బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం కేవలం కమిషన్ల కోసం తప్ప రైతు ప్రయోజనాలకు కాదన్నారు.కేవలం రూ .40 వేల కోట్లు ఖర్చుపెడితే రాయలసీమ జిల్లాలో ఉన్న హంద్రీనీవా, గాలేరు, నగరి ,వెలుగొండ పూర్తీ అయ్యి ప్రతి ఎకరాకు నీరు అందించే అవకాశం ఉన్నప్పటికీ... నిర్లక్ష్యం చేస్తూ రాయలసీమకు నీరు అందిస్తామని తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. పాలకులు అధికారంలోకి రావడం కోసం ఇష్టానుసారంగా వాగ్దానాలు చేయడం.... అధికారం చేజెక్కించుకున్న తర్వాత వాగ్దానాలను గాలికి వదిలేయడం పరిపాటిగా జరుగుతుందన్నారు.హంద్రీనీవా ప్రాజెక్టు అనంతపురం జిల్లాకు గుండెకాయ లాంటిదని, ఆరు లక్షల ఎకరాలకు సాగునీటి అందించి.. జిల్లా ప్రజలకు తాగునీరూ అందించి ఇంత గొప్ప ప్రాజెక్టు ఇంతవరకు పూర్తిగా కాకుండా ఉందంటే ఇది పాలకుల అవలంబిస్తున్న నిర్లక్ష్యం అన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు లైనింగ్ వేయడానికి రూ, 1000 కోట్లతో టెండర్ పిలిచారని, ఈ లైనింగ్ వల్ల రైతుల పంట పొలాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. నిజంగా రైతంగా ప్రయోజనాలు ఉంటే గోదావరి పెన్నా అనుసంధా



నంగా గతంలో ఉన్న డిపిఆర్ని ఎందుకు తొక్కి పాడేస్తున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు తక్షణమే అఖిలపక్ష రైతు సంఘాల సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ కంపెనీలకు అంబానీ, అదానిలకు రూ.16 లక్షల 50 వేల కోట్లు అప్పులను రద్దు చేశారు... కానీ దేశానికే అన్నం పెట్టే రైతులకు 90% సబ్సిడీతో విత్తనాలు ఇవ్వమని అడిగితే ఈ ప్రభుత్వం ఏ మాత్రం చిత్తశుద్ధి లేకుండా ఇవ్వకుండా నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో రైతులు ఒకవైపు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగ సమస్యల పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఆర్గనైజింగ్ కార్యదర్శి వన్నారెడ్డి, నాయకులు వెంకటరాముడు సూరి తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలి

### – పాఠ పుస్తకాలు యూనిఫాం అమ్ముతున్న రూమ్‌ను సీజ్ చేసిన సిఆర్పి మంజునాథ్

### – ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి

హిందూపురం మేజర్ న్యూస్: పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో అనుమతులు లేకుండా పుస్తకాల పేరుతో యూనిఫారం పేరుతో అక్రమంగా వేలాది రూపాయలు వసూలు చేస్తున్న రూమ్ ను ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకు ఫిర్యాదు మేరకు సిఆర్పి మంజునాథ్ బుధవారం సీజ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వేల రూపాయలు వసూలు చేస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలి అదేవిధంగా శ్రీ చైతన్య విద్యాసంస్థలు చేస్తున్న విద్యార్థులని విద్యా మాఫియా జిల్లా విద్యాశాఖ అధికారులను మోసం చేస్తూ మాయమాటలు చెప్పి విచ్చలవిడిగా పర్మిషన్లు తీసుకొని నడుపుతున్న వాటిని వెంటనే తీసి చేయాలి,కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే బుక్స్, యూనిఫామ్,బెల్ట్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేలాది రూపాయలతో వ్యాపారాలు జరుగుతున్నప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. 2009 లో వచ్చిన విద్య హక్కు చట్టం ప్రకారం ఏ కార్పొరేట్, ప్రైవేట్ విద్యా సంస్థల్లో పుస్తకాలు యూనిఫామ్ బెల్ట్ అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ, శ్రీ




చైతన్య యాజమాన్యం ప్రైవేట్ గా ఒక రూమ్ తీసుకొని శ్రీ చైతన్య పేరు మీద ముద్రించిన పుస్తకాలు, యూనిఫాంలో అమ్ముతా ఉన్నారు.ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా నడుస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే జిల్లా విద్యాశాఖ అధికారి వారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు ప్రభాకర్ ,మహేష్ ,శివ, శబరిష్ ,శ్రీనివాస్, లిఖిత్ ,పవన్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి తొట్టెలను ప్రారంభించిన అధికారులు, టిడిపి నాయకులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలో నీటి తొట్టెలు అధికారులు టిడిపి నాయకులు బుధవారం ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 94 నీటి తొట్టెలు మంజూరయ్యాయని అందులో 80 శాతం నీటి తొట్టెలు నిర్మాణాలు పూర్తి అయ్యాయని, బెలుగుప్ప గ్రామంలోని 16 నీటి తొట్టెలు నిర్మించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున మాట్లాడుతూ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ బెలుగుప్ప మండలమును దృష్టిలో పెట్టుకొని ఒక సంవత్సరంలో 50 సంవత్సరాల అభివృద్ధిని చేసి చూపిస్తున్నాడని, మంగళవారం ఒక జీవో రిలీజ్ అయిందని బెలుగుప్ప నుంచి అనంతపురం పాత రోడ్డు (నిలిచిపోయిన రోడ్డు) ఈ రోడ్డు నిర్మాణంలో భాగంగా బూదిగుమ్మ వద్ద బ్రిడ్జి నిర్మాణానికి 91కోట్లు మంజూరు చేసిన వ్యక్తి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అని, రాష్ట్రానికి అమరావతి ఎంత ప్రాముఖ్యతో, బెలుగుప్ప మండలానికి ఈ బ్రిడ్జి అంత ప్రాముఖ్యత అని, ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి అయితే మండల రూపురేఖలు మారుతాయి అని, ఈ బ్రిడ్జి కోసం 20 సంవత్సరాలుగా మండల ప్రజలు కలలు కన్నారని కానీకల నెరవేరలేదని, కానీ ఎన్నికల హామీలో భాగంగా మంత్రి కేశవ్ ప్రతి గ్రామంలో బూదిగుమ్మ బ్రిడ్జి కడతామని మాటిచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం బ్రిడ్జి నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేశారన్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే అనంతపురం నుండి బెలుగుప్పకు దాదాపు 20 కిలోమీటర్లు దూరం తగ్గుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, తగ్గుపర్తి వెంకట్ నాయుడు, పంచాయతీరాజ్ జె ఈ పరశురాం, పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు అవినాష్, నాగేంద్ర, విజయకుమార్, ఈశ్వరమ్మ ఫీల్డ్ అసిస్టెంట్లు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో రైతు కూలి మృతి



**అగళి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆలూడి గ్రామానికి చెందిన శెట్టిబలిజ లక్ష్మప్ప కుమారుడులోకేష్ (39) బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. బుధవారం సాయంత్రం తన పశువులకు పచ్చి గడ్డి మేత తీసుకుని రావడానికి తన పొలం వద్దకు వెళ్ళగా అక్కడ ఎదలో నొప్పి రావడంతో ఒక్కసారిగా కుప్పకూలి కింద పడిపోయాడు. తన పొలంలోనే విపరీతమైన నొప్పి రావడంతో విలవిలలాడుతూ గిలగిలా కొట్టుకుంటూ ప్రాణాలు వదిలాడు. అక్కడ ఆ సమయంలో ఎవరు లేకపోవడంతో గుండె నొప్పితో బాధపడుతూ మృతి చెందాడు. మృతునికి భార్య భాగ్యమ్మ,,ముగ్గురు కూతుర్లు ఒక కొడుకు సంతానం. రైతు లోకేష్ గుండె నొప్పితో మృతి చెందడంతో ఆలూ డి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# వారం రోజుల్లో 650 -2లో అక్రమ నిర్మాణాలు తొలగించండి

**-మునిసిపల్ , రెవెన్యూ కార్యాలయాల దిగ్భంధం చేస్తాం.**
**-అర్హులైన కార్మికులు కు నూతన ఇళ్ల పట్టాలు ఇవ్వాలి**
**-సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు**




**ధర్మవరం మేజర్ న్యూస్:** వారం రోజుల్లో 650-2 సర్వే నంబర్ లో అక్రమ నిర్మాణాలు తొలగించి అర్హులైన కార్మికులకు న్యాయం చేయకపోతే మున్సిపల్,రెవిన్యూ కార్యాలయాలను దిగ్బంధం చేస్తామని సీపీఐ నియోజకవర్గ ఇన్చార్జి ముసుగు మధు ఏచ్చరించారు. బుధవారం పట్టణంలో ఎన్జీవోస్ నందు ప్లంబర్ అండ్ ఎలక్ట్రికల్ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు మాట్లాడుతూ 650-2,సర్వే నెంబర్ లో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికులకు అన్యాయం జరిగింది. అర్హులైన కార్మికులకు పట్టాలు ఇవ్వకుండా అనర్హులైన వారందరికీ పట్టాలు ఇచ్చి అర్హులైన కార్మికుల్ని రోడ్డున పడేశారనీ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. .ఇప్పటికైనా సరే అధికార యంత్రంగా స్పందించి అక్రమార్కులపై 420 కేసు నమోదు చేసి అక్రమ కట్టడం తొలగించి నిజమైన లబ్ధిదారులకి న్యాయం చేయాలని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పట్టణ కార్యదర్శి రవి ఏఐటీయూసీ రమణ %ూూ% చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా, నంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజుద్దీన్, రామసుబ్బయ్య,రామకృష్ణ, సురేంద్ర,నాగేంద్ర,చిన్న, పీరా, జనార్ధన్, మహిళా సమైక్య లీడర్స్ లింగమ్మ,ఈరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

### పేద ప్రజలకు కంటి వెలుగును

# ప్రసాదించడంలో నిజమైన సంతృప్తి

**- శ్రీ షిరిడి సాయి సేవాసమితి అధ్యక్షులు వీరనారాయణ**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడంలో నిజమైన సంతృప్తి సంతోషం లభిస్తుందని శ్రీ షిరిడి సాయి సేవాసమితి అధ్యక్షులు వీర నారాయణ, ఉపాధ్యక్షులు టి. సి. నారాయణ రెడ్డి, కార్యదర్శి జలదంకి సూర్యనారాయణ, డైరెక్టర్ సూర్య ప్రకాష్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సత్య సాయి నగర్ లో గల షిరిడి సాయిబాబా ఆలయ ఆవరణములో ఉచిత కంటి పరీక్షల మెగా వైద్య శిబిరమును షిరిడి సాయిబాబా సేవా సమితి కమిటీ వారు నిర్వహించారు. ఈ శిబిరం శిరిడి సాయిబాబా సేవా సమితి, జిల్లా ఆందోత్వ నివారణ సంస్థ - శ్రీ సత్య సాయి జిల్లా, పుష్పగిరి కంటి ఆసుపత్రి - కడప వారి సహాయ సహకారాలతో నిర్వహించారు. అనంతరం సేవా సమితి కమిటీ వారు మాట్లాడుతూ ఈ కంటి శిబిరానికి 150 మంది కంటి రోగులు పాల్గొనగా కంటి వైద్య చికిత్సలను కడప ఆసుపత్రి వైద్యులు నిర్వహించగా 75 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా షిరిడి సాయిబాబా సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్నో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ప్రతిరోజు ఆలయంలో 150 మందికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి గురువారం ఆలయంలో షిరిడీలో జరిగే విధంగా, సాంప్రదాయ పద్ధతిలో పూజలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా కంటి నిపుణుల సలహాలతో కంటికి ఉచిత లెన్స్ కూడా అమర్చబడుతున్నామని తెలిపారు. ఉచిత వైద్యం, ఉచిత ఆపరేషన్, ఉచిత వసతి అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా శిబిరంలో చిన్న పిల్లలకు వికలాంగులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ఉచిత కంటి పరీక్షలను నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారితోపాటు, ప్రజలు పాల్గొన్నారు.

